

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 27, జూన్ 2026 16 పేజీలు

ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం



2లో

ముగిసిన ఆపరేషన్ కగార్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారతదేశంలోని 16 రాష్ట్రాలలో ఏళ్ల తరబడి మావోయిస్టు పార్టీ నక్సల్స్ కొన్ని రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలు నడిపి, దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా పరిగణించడంతో కేంద్ర ప్రభుత్వంతో పాటు నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలు ముకుమ్మడిగా నిర్ణయం తీసుకుని ఆపరేషన్ కగార్ I, ఆపరేషన్ కగార్ 2.0 చేపట్టి 50పళ్ల మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పీకి నక్సల్స్ లొంగుబాటుకు రెడ్ కార్పేట్ పరవడంతో కుప్పలు, తెప్పలుగా దళ సభ్యుడు మొదలుకుని కేంద్ర, రాష్ట్ర కమిటీల మావోయిస్టు నేతల వరకు వేల సంఖ్యలో అనేక రాష్ట్రాలలలో లంగిపోయారు.

అధినేత కోసం.. డంపుల కోసం గాలింపులు..

చత్తీస్‌ఘడ్‌లో.. మావోయిస్టుల భారీ డంప్ పోలీసులు స్వాధీనం..

మావోయిస్టు అగ్రనేత కోసం అంతట.. ఎల్లలు దాటి గాలింపు..

మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంఘాలను 2026 మార్చి 31నాటికి నామరూపం లేకుండా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో భద్రత బలగాలతో దండకారణ్యాలను జల్లెడ పట్టి అనుకున్న సమయానికంటే కొద్దిరోజుల ముందుగానే మావోయిస్టుల ఏరివేతను, లొంగుబాట్లు అయ్యే విధంగా ఆయా రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం, ప్రభుత్వాలు నిర్దిష్టమైన ప్రయోగాలతో విజయం సాధించినప్పటికి మావోయిస్టు కేంద్ర కమిటీ చీఫ్ సెక్రటరి అంతర్జీతీయ విప్లవ సంఘాలు సభ్యుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతిని ఈరోజు వరకు పోలీసులు పట్టుకోవడం గానీ, ఆయన లొంగిపోవడం కానీ జరగలేదు.



డీపీఆర్ లేకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభించడం విడ్డూరం

రోళ్ల వాగు ప్రాజెక్టును సందర్శించిన మంత్రి అడ్లూరి, డాక్టర్ సంజయ్ కుమార్...

రోళ్ల వాగు ప్రాజెక్టు అటవి అనుమతులను పూర్తి చేస్తాం..

ఈ వానాకాలం సీజన్ లో రైతులకు సాగునీరు..

2లో

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమ తులను త్వరితగతిన పూర్తి చేసి, ఈ వానకాలం సీజన్‌లోనే రైతులకు సాగునీరు అందిం చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, నీటిపారుదల మరియు అటవీ శాఖ అధికారులతో కలిసి రోళ్ల వాగు ప్రాజెక్టును సందర్శించి, క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు.

కాలేశ్వరం బ్యారేజీల గేట్లు మూసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలి



2లో

రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త: కాలేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను వెంటనే మూసివేసి గోదావరిలో నీటిని నిల్వ చేయాల ని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని గోదావరినీ సందర్శించి అనం తరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.



ముగిసిన ఆపరేషన్ కగార్

అధినేత కోసం.. డంపుల కోసం గాలింపులు..

చత్తీస్‌ఘడ్‌లో.. మావోయిస్టుల భారీ డంప్ పోలీసులు స్వాధీనం..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: భారతదేశంలోని 16 రాష్ట్రాలలో ఏళ్ల తరబడి మావోయిస్టు పార్టీ నక్సల్స్ కొన్ని రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలు నడిపి, దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా పరిగణించడంతో కేంద్ర ప్రభుత్వంతో పాటు నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలు ముకుమ్మడిగా నిర్ణయం తీసుకుని ఆపరేషన్ కగార్ 1, ఆపరేషన్ కగార్ 2.0 చేపట్టి 50ఏళ్ల మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పీకి నక్సల్స్ లొంగుబాటుకు రెడ్ కార్పెట్ పరవడంతో కుప్పలు, తెప్పలుగా దళ సభ్యుడు మొదలుకుని కేంద్ర, రాష్ట్ర కమిటీల మావోయిస్టు నేతల వరకు వేల సంఖ్యలో అనేక రాష్ట్రాలలలో లంగిపోయారు. మార్చి 31, 2026తో నక్సల్స్ లొంగుబాటు గడువు ముగియడంతో చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలోని దండకారణ్యాలలో వేసవి కాలం రావడంతో మహావృక్షాల చెట్ల ఆకులు రాలిపోయాయి. అన్నలు.. దండకారణ్యం నుండి.. జనరణ్యాంలోకి రావడంతో ఇంతకాలం ఉద్యమానికి రక్షణ కల్పించిన కాకులు దూరని దండకారణ్యాలు, పక్షుల కిలకిలరాగాలతో రాలిపోతున్న ఆకుల చప్పుళ్లతో నిశాబ్దంగా ఉండిపోయింది. పోలీసుల, మావోయిస్టుల బూట్ల చప్పుళ్లు.. తుపాకీ గుండ్ల మోతలు మూడు మాసాలుగా కనుమరుగైపోయాయి. మావోయిస్టుల ఏరివేతలో నిశ్శాతుల కొబ్రా బస్తర్ బలగాలు, అనుమానిత అభయారణ్యాలలో మావోయిస్టులు దాచి ఉంచిన డంప్‌ల కోసం అనుమానిత ప్రదేశాలలో 90 రోజులుగా శోదన చేస్తునే ఉన్నారు. ఇప్పటి వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నాలుగు ప్రదేశాల్లో మావోయిస్టుల డంప్‌లు బయట పడగా, శుక్రవారం భద్రత బలగాలు అనుమానిత ప్రదేశాలలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారయాణపూర్ జిల్లాలోని దట్టమైన టెక్లా అటవి ప్రాంతంలో పదుల సంఖ్యలో మావోయిస్టుల కదలికలు ఉన్నారన్న పక్కా సమాచారంతో భద్రత బలగాలు గాలింపు చర్యలు చేపట్టగా, ఒక అనుమానిత ప్రదేశంలో భారీ డంప్‌ను కనుగోన్నారు. మావోయిస్టు నక్సల్స్ వారి అవసరాలకు ఉపయోగించే భారీ ఎత్తున అత్యధునిక ఆయుదాలు, మందుగుండు సామాగ్రి పేలుడు గ్రానేట్‌లతో పాటు 24లక్షల రూపాయల నగదు సొమ్ము, పత్రాలు, డైరీలు, పోలీసులు వెలికితీసి మీడియా ముందు వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులు కొద్దిమంది ఇస్తున్న సమాచారంతో భద్రత బలగాలు రహస్య ప్రదేశాలలో మావోయిస్టుల డంపులు ఉన్నాయన్నా పక్కా సమాచారంతో, డాగ్ స్క్వాడ్, మెటల్ డిక్టేక్టర్‌లతో తీవ్రమైన గాలింపు చర్యలు చేపడుతున్నారు.

మావోయిస్టు ఆగ్రనేత కోసం అంతట.. ఎల్లలు దాటి గాలింపు..

మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంఘాలను 2026 మార్చి 31నాటికి నామరూపం లేకుండా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో భద్రత బలగాలతో దండకారణ్యాలను జల్లెడ పట్టి అనుకున్న సమయానికంటే కొద్దిరోజుల ముందుగానే మావోయిస్టుల ఏరివేతను, లొంగుబాట్లు అయ్యే విధంగా ఆయా రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం, ప్రభుత్వాలు నిర్దిష్టమైన ప్రయోగాలతో విజయం సాధించినప్పటికి మావోయిస్టు కేంద్ర కమిటీ చీఫ్ సెక్రటరి అంతర్జీతీయ విప్లవ సంఘాలు సభ్యుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతిని ఈరోజు వరకు పోలీసులు పట్టుకోవడం గానీ, ఆయన లొంగిపోవడం కానీ జరగలేదు. గణపతితో పాటు ఆయన అంతరంగిక వ్యక్తులు 12మంది ఆయనతోనే ఉండడం మరికొన్ని రాష్ట్రాల సీనియర్ నేతలు అవకాశం ఉన్నచోట తలదాచుకోవడంతో ఇప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు గణపతిని పట్టుకోవడానికి తెలంగాణ- చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని కర్రగుట్టలు మొదలుకుని అనుమానిత అన్ని రాష్ట్రాలతో పాటు నేపాల్, బంగ్లాదేశ్, బెంగాల్ సరిహద్దు ప్రాంతాలలో ఆగ్రనేత గణపతి కోసం పోలీస్ బలగాలు నేటికి గాలింపు చర్యలు చేస్తునే ఉన్నారు. 2024 నాటికి 16 రాష్ట్రాలలో దండకారణ్యాలలో ఉన్న సుమారు 16వేల మంది మావోయిస్టు బలగాలలో, పోలీసుల ఎదరుకాల్పుల్లో రెండువేల పై చిలుకు మంది మృత్యువాత పడగా, సుమారు మరో 6వేల మంది వివిధ స్థాయిలలో పనిచేస్తున్న మావోయిస్టులు ప్రభుత్వాల ముందు లొంగిపోయారు. మిగతా 7-8 వేల మంది మావోయిస్టులు 16 రాష్ట్రాల పరిధిలో అడవి బాట వీడి జనారణ్యంలో కలిసి, సాధారణ జీవితం గడుపుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటు న్నాయి. చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ లాంటి దట్టమైన అటవి ప్రాంతంలో అడప, దడప కొంత మంది నక్సల్స్ ఉండి ఉండవచ్చని పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి.



డీపీఆర్ లేకుండా ప్రాజెక్టు పనులు

ప్రారంభించడం విడ్డూరం

రోళ్ల వాగు ప్రాజెక్టును సందర్శించిన మంత్రి అడ్లూరి, డాక్టర్ సంజయ్ కుమార్...

రోళ్ల వాగు ప్రాజెక్టు అటవి అనుమతులను పూర్తి చేస్తాం..

ఈ వానాకాలం సీజన్ లో రైతులకు సాగునీరు..

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేసి, ఈ వానకాలం సీజన్‌లోనే రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, నీటిపారుదల మరియు అటవీ శాఖ అధికారులతో కలిసి రోళ్ల వాగు ప్రాజెక్టును సందర్శించి, క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సరైన డీపీఆర్ లేకుండా, అటవీ శాఖ అనుమతులు పొంద కుండానే ప్రాజెక్టు పనులు ప్రారంభించడం విడ్డూరమని విమర్శించారు. 2016లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 60 కోట్ల నుండి 2023 డిసెంబర్ నాటికి రూ. 153 కోట్లకు పెరిగినప్పటికీ, పనులు పూర్తి చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ వంటి ప్రాజెక్టులకు ప్రాధాన్య తనిచ్చిన అప్పటి పాలకులు, ధర్మపురి నియోజకవర్గంలోని ప్రాజెక్టులను మాత్రం నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోళ్ల వాగు ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి వివరించారు. నిర్మాణ సంస్థకు చెల్లించాల్సిన రూ. 40 కోట్ల బకాయిలను విడుదల చేయడంతో పాటు, ప్రాజెక్టు కోసం 800 ఎకరాల భూమిని అప్పగించామని, రిజర్వ్ ఫారెస్ట్ అనుమతుల కోసం రూ. 32 లక్షలు డిపాజిట్ చేశామని వెల్లడించారు. వచ్చే 15 రోజుల్లోగా ప్రాజెక్టుకు గేట్లు బిగించి, 0.25 టీఎంసీల నీటిని నిల్వ చేస్తామని, తద్వారా ఈ వానకాలంలో రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ప్రాజెక్టు కాల్వ లైనింగ్ పనులకు వెంటనే అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరి స్తుందని అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గేట్ల బిగింపు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో నేటి పారుదల శాఖ అటవీ శాఖ అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



కాలేశ్వరం బ్యారేజీల గేట్లు మూసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలి

రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త: కాలేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను వెంటనే మూసివేసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని గోదావరినీ సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరినీ ఎడారిగా మార్చిన పాపం రేవంత్ రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ దే అని అన్నారు,వాతావరణ శాఖ ముందుగానే ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏదాది వర్షపాతం తక్కువగా ఉంటుందని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేపట్టలేదని ఆరోపించారు. జూలై నెల ప్రారంభం కానున్నా గోదావరిలో నీటి నిల్వలు లేక ఎడారిని తలపించే పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు గంగాస్నానం చేయడానికి కూడా చెలిమెలు తవ్వుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు.మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుల కంటే ఇసుక తవ్వకాలపైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని కూడా విమర్శించారు.సన్న రకాల వరికి బోనస్‌ను ఏడు రకాలకే పరిమితం చేయడం వల్ల రైతులు నష్టపోతారని పేర్కొంటూ, నీటి కొరతతో ఈసారి వరి సాగు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తక్షణమే మూసివేసి, అవసరమైన చోట సిల్ట్ తొలగించి గోదావరిలో నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు ,కాలేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రతి అర్హుడికి

ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

పెద్దపల్లిలో కాంగ్రెస్ శ్రేణులతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా చూడడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో కష్టపడాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ, మండల పరిధిలోని బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఒక ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు తప్పకుండా సహకరించి తమ పేరు, చిరునామా, కుటుంబ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలవలేని వారు ఓటర్ల జాబితాల్లో గందరగోళం సృష్టించి, ఓట్లను తొలగించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుంటారని, అలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక రాజకీయాలకు తెలంగాణలో తావు లేదని స్పష్టం చేశారు. ఎసఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పలు గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.



భూమి రిజిస్ట్రేషన్ ఆపాలంటూ..
హుజురాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో మహిళ ఆత్మహత్యయత్నం..

హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



చాలా కాలంగా ఒంటరిగా ఉంటున్న వ్యక్తి ఆస్తి కోసం వారి వారి కుటుంబాల మధ్య చాలా కాలంగా నెలకొన్న వివాదం.. కొలిక్కి రాకుండానే కుటుంబంలోని వ్యక్తులు మరో బయటి వ్యక్తికి తహసిల్దార్ కార్యాలయంలో భూమి రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్న వార్త తెలుసుకున్న మహిళ గురువారం సాయంత్రం పొద్దుపోయాక పురుగుల మందు డబ్బా పట్టుకుని తహసిల్దార్ కార్యాలయంలోకి దూసుకెళ్లి రిజిస్ట్రేషన్ ఆపాలంటూ గగ్గోలు పెట్టి పురుగుల మందు తాగిన సంఘటన హుజురాబాద్ నియోజకవర్గంలో తీవ్ర సంచలనం సృష్టించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన దుకిరె అంబాజీకి వారసత్వంగా సంక్రమించిన 1.28 గుంటల వ్యవసాయ భూమి ఉంది. అంబాజీ ఆవివాహితుడు కావడంతో ఆయన తల్లిదండ్రులు కొంత కాలం క్రితం మృతి చెందారు. గత కొంత కాలంగా అంబాజీ బాగుగోలు వారి కుటుంబంలోని చిన్నాన్న, పెద్దనాన్నల కుమారులైన రాజ్ కమల్, బాపూరావులు చూసుకుంటున్నారు. ఈ క్రమంలో అంబాజీకి చెందిన వ్యవసాయ భూమిని అంబాజీని చూసుకుంటున్న వీరద్దరు హుజురాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరు నెలల కిందటనే రాజ్ కమల్ తన పేరిట భూమి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ దరఖాస్తుపై బాపురావు అభ్యంతరం వ్యక్తం చేయడంతో రెవెన్యూ అధికారులు భూమి రిజిస్ట్రేషన్‌ను నిలిపివేసారు. రాంపూర్ గ్రామంలో సమగ్ర న్యాయ విచారణ జరిపిన అనంతరమే చేస్తామని రెవెన్యూ అధికారులు తెగేసి చెప్పడంతో రిజిస్ట్రేషన్ ఆగిపోయింది. ఈ భూమి రిజిస్ట్రేషన్ సంఘటన వివరాలను రాజ్‌కమల్ కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం పొద్దుపోయాక రాజ్‌కమల్ తల్లి పద్మ తమ కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేయకుండా బాపురావుకు ఎలా చేస్తారంటూ..? తహసిల్దార్, రెవెన్యూ సిబ్బందితో వాగ్వాదానికి దిగింది. ఆమె వెంట తెచ్చుకున్న పురుగుల మందు మూత తీసి నోటికాడ పెట్టడంతోనే గమనించిన హుజురాబాద్ తహసిల్దార్ నరేందర్, రెవెన్యూ సిబ్బంది శేఖర్, జబ్బర్, భాస్కర్‌లు పద్మ వద్ద నుండి పురుగుల మందు డబ్బాను లాక్కొని హుటాహుటిని ఆమెను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రికి తరలించడంతో అక్కడ మందు తాగిన పద్మ చికిత్స పొందుతున్నది. తహసిల్ కార్యాలయం మూసి వేస్తున్న సమయంలో ఈ సంఘటన జరగడం హుజురాబాద్ పట్టణంలో సంచలనం రేపింది. ఈ సంఘటనపై హుజురాబాద్ ఆర్డివో జలకుమారి, రెవెన్యూ అధికారులు రాంపూర్ భూమిపై సమగ్ర విచారణ చేపట్టారు.

యువత విద్యార్థులు మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

మంథని సీఐ బుద్దే స్వామి

రామగిరి ప్రభాతవార్త

యువత విద్యార్థులు మత్తుకు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని మంథని సీఐ బుద్దె స్వామి అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగిరి ఎస్సై తాడవేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలోఅంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్ నుండి ర్యాలీగా తెలంగాణ చౌరస్తారకు కొనసాగింది. అనంతరం తెలంగాణ చౌరస్తా వద్ద యువకులచే మానవ హరంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సిఐ స్వామి మాట్లాడుతూ గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని నేరస్తులుగా కాకుండా బాధితులుగా చూడాలని అన్నారు. మత్తు వ్యసనానికి గురైన వారిలో ఆరోగ్య పరిస్థితి మానసిక స్థితి ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా డి అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు వ్యసనానికి గురైన వారిని గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారిని



సంబంధిత ఆసుపత్రులకు డి అడిక్షన్ సెంటర్లకు తరలించి వైద్య చికిత్స కౌన్సిలింగ్ పునరావసం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యసనాన్ని శిక్ష ద్వారా కాకుండా చికిత్స ద్వారా నిర్మూలించడం సాధ్యమవుతుందని గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత కీలకమన్నారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే సమాజాన్ని మాదక ద్రవ్యల రహితంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని మోహన్రావుపేట గ్రామ శివారులో వల్లంపల్లి మూల మలుపు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. కోరుట్ల ఎస్సై వివరాల ప్రకారం జగిత్యాల మండలంలోని రఘురా ములకోట గ్రామానికి చెందిన కట్లకుంట భూమారెడ్డి, అతని భార్య కట్లకుంట లక్షి మోటార్ సైకిల్ పై తన కూతురు గ్రామమైన వల్లంపల్లికి వచ్చి తిరిగి రఘురాములకోటకు వారి మోటార్ సైకిల్ పై వెళ్తుండగా మోహన్ రావు పేట గ్రామ శివారులోని మూలమలకు వద్దకు చేరుకునే సరికి కరీంనగర్ టు డిపో



కు చెందిన ఎలక్ట్రిక్ బస్సు డ్రైవరు శ్రీరామోజు సంతోష్ బస్సును అతివేగంగా డికొన్నాడు. ఈ ప్రమాదంలో కట్లకుంట భూమారెడ్డి తలకు, కుడి కాలుకు బలమైన రక్త గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య లక్ష్మి కి తలకు కాళ్లకు భుజాలకు గాయాలైయ్యాయి. మృతుని కూతురు కొప్పెల అనిత ఫిర్యాదు మేరకు కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు.

మిస్సింగ్ కేసు నమోదు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 24 న కల్వచర్ల గ్రామానికి చెందిన బొంత సాయమల్లు(40) అనే వ్యక్తి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరికి చెప్పకుండా



ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు తన భార్య చూసి చుట్టు పక్కల, బంధువుల దగ్గర తెలుసుకున్న ఎక్కడికి రాలేదని తెలపడంతో సాయమల్లు భార్య రజిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.అతని వివరాలు తెలిస్తే మంథని సీఐ 8712656528, రామగిరి ఎస్సై 8712656532 నంబర్ లకు సమాచారం తెలపాలని కోరారు.

నేరాలు-దారుణాలు

కమ్మరిపేట తండాలో చోరీ

ఇంటి తాళాలు పగులగొట్టి చోరుల బీభత్సం

రూ. లక్ష నగదు, బంగారు ఆభరణాలు అపహరణ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మండలంలోని కమ్మరిపేట తండాలో గురువారం అర్ధరాత్రి చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తండాకు చెందిన భూక్య మోతిరం కుటుంబ సభ్యులతో కలిసి మానాల గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.ఇంట్లోని బీరువాను ధ్వంసం చేసి అందులో భద్రపరిచిన రూ. లక్ష నగదు, రెండు తులాల బంగారు గొలుసు, తులం బంగారు ఉంగరంతో పాటు ఇతర విలువైన వస్తువులను అపహరించారు. అనంతరం ఇంట్లోని సామగ్రిని చిందరవందరగా పడేసి పరారయ్యారు.బంధువుల ఇంటి నుంచి తిరిగి వచ్చిన మోతిరం ఇంటి తాళం పగిలి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లగా, బీరువా తెరిచి ఉండటం, వస్తువులన్నీ చెల్లాచెదురుగా కనిపించడంతో దొంగతనం జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే గ్రామ సర్పంచ్ మంజులకు, పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును నిశితంగా పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయంతో ఆధారాలు, వేలిముద్రలు సేకరించారు. బాధితుడు భూక్య మోతిరం ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. చోరీకి పాల్పడిన దుండగుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

ఉరి వేసుకొని వార్డు సభ్యుడు ఆత్మహత్య

వెంటాడిన ఆర్థిక సమస్యలు



చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు మెరుపుల రవి గౌడ్ (45) ఆర్థిక ఇబ్బందులతో శుక్రవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం .. రవి ఉపాధి నిమిత్తం అప్పు చేసి గతంలో సౌదీ వెళ్ళాడు. గల్ఫ్ లో సరైన పని లభించకపోవడంతో తిరిగి స్వదేశానికి వచ్చి ఆటో నడుపుతూ, గీత కార్మికుడిగా వృత్తిని కొనసాగిస్తున్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. ఆరు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నాలుగో వార్డ్ సభ్యులుగా ఎన్నికయ్యారు. మృతునికి భార్య మంజుల,ఇద్దరు కుమారులు ఉన్నారు.రవి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

7వ వార్డులో కాలువ ఆక్రమణ పరిశీలనలో ఉద్రిక్తత

కుల దూషణ ఆరోపణలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డ్ కృష్ణానగర్‌లో డ్రైనేజీ కాలువ ఆక్రమణపై మున్సిపల్ అధికారుల పరిశీలన సందర్భంగా వివాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్‌ను కులం పేరుతో దూషించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద కేసు శుక్రవారం నమోదు చేశారు.పోలీసుల కథనం ప్రకారం, జూన్ 24 సాయంత్రం కృష్ణానగర్‌లో మురికి కాలువను ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఇంజనీర్, స్థానిక కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, మున్సిపల్ సిబ్బంది, వార్డు సభ్యులు కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన దేవరశిట్టి అరుణ్‌కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్‌ను కులం పేరుతో దూషించి అవమానించినట్లు.బాధితుడు గుడికందుల అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్‌పల్లి పోలీసులు ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఘటనపై మెట్‌పల్లి డీఎస్పీ దర్యాప్తు చేపట్టినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ స్థానిక విలేకరులతో తెలిపారు.

మృతున్ని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

బయ్యారం,జూన్26,ప్రభాతవార్త:

బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట పంచాయతీకి చెందిన నీలం సాయి మరణించిన విషయాన్ని తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మృతుని భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను అన్ని విదాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, వార్డు సభ్యులు రాంబాబు, శ్రీను, సంతోష్ తదితరులు ఉన్నారు.

సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పగడ్బందీగా పని చేయాలి

కాంగ్రెస్ నేతలకు జువ్వాడి కృష్ణారావు దిశా నిర్దేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ఓటరు పరిశీలన కార్యక్రమం ప్రారంభమై సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణ 13వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఎస్ఐఆర్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ బిఎల్ఓ లతో కలిసి వార్డు ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఓటరు పరిశీలన కార్యక్రమం గురువారం ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇట్టి విషయంపై కాంగ్రెస్ పార్టీ నేతలు బిఎల్ఎ లు పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారని కోరుట్ల నియోజకవర్గంలోని ఏ ఒక్క ఓటు కూడా అక్రమ తొలగింపుకు గురికాకూడదని దీనికి పార్టీ బూత్ లెవల్ ఇన్చార్జిలు ఇతర శ్రేణులు నాయకులు పూర్తి బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, 143 బూత్ లెవెలు ఏజెంట్ ఒలేపు రాజేష్, అంగన్వాడీ టీచర్ తిరుమల హిమగిరి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

విజయ ఆసుపత్రిని సందర్శించిన జువ్వాడి

ఆస్పత్రి వార్షికోత్సవ కరపత్ర ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో గల విజయ హాస్పిటల్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా పురస్కరించుకొని కరపత్ర ఆవిష్కరణ చేపట్టారు. ఈ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ విజయ ఆసుపత్రిలో గుండె, మెదడు, కిడ్నీ, షుగర్, లివర్, థైరాయిడ్ వంటి రోగాలకు ఆధునిక పద్ధతిలో ప్రత్యేక వైద్య చికిత్సలు చేస్తున్నారని నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైతే సుజీరన్ ఆపరేషన్లు నెలవారి సమస్యలకు చికిత్స గర్భసంచి ఆపరేషన్లు సంతాన సాఫల్య కేంద్రం టీవీ అల్ట్రా స్కానింగ్ మిషన్ పీటర్ డాక్టర్ ఎన్ ఎస్ టి తోపాటు ఏసీ ఆపరేషన్ థియేటర్ ఏఎంసీ ఐసీయూ క్యాజువాలిటీ సౌకర్యం కూడా కూడా కలదన్నారు. అనంతరం విజయ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ రేగొండ రాజేష్ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కురుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



దళిత రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది గత ప్రభుత్వమే

అభివృద్ధిపై అవగాహన లేని ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ను అప్పుల ఊబిలోకి నెట్టింది గతంలో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కంటే ముందు పరిపాలించిన ముఖ్యమంత్రులందరు అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి ఉత్పాదకగా రంగంలో పెట్టుబడి పెట్టారని కూడా కేవలం 69 వేల కోట్ల రూపాయలు మాత్రమే కానీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి ఎన్ని రక్షణ పొట్ల రూపాయల అప్పు చేసింది తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజానీకాన్ని ప్రభుత్వానికి కట్టింది కలవకుండా కుటుంబం వారి సొంత వస్తువులు పెంచుకున్నారన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవగాహనాలు ఏమిటో రాష్ట్ర ప్రభుత్వము పై దుష్ప్రచారం చేయాలని చెడు ఉద్దేశంతో మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కరెంటు, తాగునీరు, సాగునీరు, గురుకులాలు, మెడికల్ కాలేజీలు లేని రాష్ట్రం తెలంగాణ అని గత పాలకులు 65 సంవత్సరాలు పాలించి తెలంగాణ రాష్ట్రాన్ని దరిద్రపు తెలంగాణగా మార్చాలని మాట్లాడడం హాస్యాస్పదమని అవగాహన చేయని అసమర్థ ఎమ్మెల్యే కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అసలు కరెంటు లేదని రాష్ట్రంలో అని చెప్పడం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విషయపరిజ్ఞానం లేదన్నారు. గురుకులాల విషయానికి వస్తే భారత ప్రభుత్వం ఇందిరా గాంధీ నాయకత్వంలో పీవీ నరసింహారావు మానవనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని,అదే మాదిరిగా 1983 సంవత్సరంలోనే కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దాపూర్ లో బాలుర గురుకుల విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మీనారాయణ, తోట గంగాధర్, రహీం, కో అప్షన్ సభ్యులు గుండోజీ శ్రీనివాస్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎడ్ల రమేష్, నేమురి భూమయ్య, వసీం, ఆర్ భూమయ్య, రియాజ్, ఏలిశెట్టి భూమరెడ్డి, లక్ష్మణ్, సదానంద చారి, లక్ష్మణ్, మహేష్, గంగాధర్, వాసిద్, సుమన్, మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, సైదు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి

సర్పంచ్ గునుకొండశైలజ..

రామడుగు, ప్రభాతవార్త :



గ్రామంలోని ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్కను నాటి వాటిని పెరిగేలా చూడాలని షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ అన్నారు. మండలంలోని షా నగర్ గ్రామ పరిధిలో గల ఎల్లమ్మ చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి ఒక్క మొక్కను ఏపుగా పెరిగేలా సంరక్షించాలన్నారు . నాటే మొక్క పరిసరాలకు అనువైనదిగా ఉపయోగకరమైనదిగా మొక్కలను నాటాలన్నారు. స్థానిక నర్సరీలో ఉండే మొక్కలను గ్రామ పరిసరాల్లో ప్రభుత్వ భూములు ఆటడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులందరూ ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్ ,వార్డు సభ్యులు పర్లపెల్లి నరేష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొత్త అనిల్ ,మాజీ ఎంపీటీసీ కొత్త పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ,మహిళా సంఘం సభ్యులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు



తాతమ్మకు ఘనంగా బోనాలు

భక్తిశ్రద్ధలతో వనభోజనాలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో గ్రామదేవత తాతమ్మకు శుక్రవారం కుమ్మరి కులస్థుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ప్రతి ఏడాది తొలకరి వర్షాలు కురిసిన అనంతరం మహాలక్ష్మి మ్మ, పోసమ్మ, ప్రభురాయుడు, మడేలయ్య, తాతమ్మ దేవాలయాల్లో వరుసగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా తాతమ్మ ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వనభోజనాలు చేశారు.

భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులుగా తులసి కృష్ణ

కోరుట్ల, ప్రభాతవార్త :



ఇందూరు ఎంపీ అరవింద్ ధర్మపురి గారి ఆదేశానుసారం కోరుట్ల పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు తులసి కృష్ణ ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఇట్టి నియామక పత్రాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. అనూప్ రావు, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ తులసి కృష్ణ కు నియామక అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంబేరి నాగభూషణ్, రాపెల్లి సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్,గందె నవీన్, నేమూరి విజయ్, నారవేణి విజయ్,బొలిశెట్టి రాజేందర్, మైదం సత్యనారాయణ,రాఘవులు ఈర్నాల స్వామి,సంకు నరేందర్, అక్కల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మించిన డ్రైనేజీ తొలగించాలి

రామడుగు, ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్ రావుపేట్ గ్రామ లో డ్రైనేజి నూతనంగా నిర్మించి అందులోని మురుగు నీరు తమ సొంత ప్లాట్ సర్వే నంబర్ 418 కొండ గంగయ్య,కర్ర వెంకటరాం రెడ్డి ల కమరీషియల్ ప్లాట్ లలోకిఅదికారులు వదిలిపెట్టినారని కర్ర సత్య ప్రసన్న వెంకటర్నా రెడ్డి, లు విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. త్రోవల గుండా డ్రెయిన్ నిర్మించకుండా దారి లేని తమ ప్లాట్ల గుండా మురుగు నీరు పోయేటట్లుగా కావాలని దౌర్జన్యంగా అధికారులు నిర్మించరన్నారు. కావున దౌర్జన్యంగా నిర్మించిన డ్రైనేజీని తొలగించి సంబందించిన అధికారుల పై తగు చర్యలు తీసుకోవాలని కరీంనగర్ కలెక్టర్ ని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు.

భూభకాసురుల నుండి స్వాధీనం చేసుకున్న భూమికి నిరుపేదలకు పట్టాలివ్వాలి

మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను

పోతారం గ్రామంలో అక్రమ పట్టాల రద్దుపై నిరుపేదల సంబరాలు

కలెక్టర్ చిత్ర పటానికి పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త:

భూభకాసురుల నుండి స్వాధీనం చేసుకున్న భూమికి నిరుపేదలకు పట్టాలివ్వాలని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ముత్తారం మండలం పోతారం గ్రామంలో 59 సర్వే నెంబరు గల భూమిలో, మైదం బండ 113 సర్వేనెంబర్ గల భూమిలో అక్రమ పట్టాలు రద్దు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను ఆధ్వర్యంలో పోతారం గ్రామంలో గత 80 సంవత్సరాల నుండి భూమిపై మోక మీద ఉండి పట్టా లేని 48 మంది పేద రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను మాట్లాడుతూ అక్రమంగా భూమిని పట్టాలు చేయించుకొని 80 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న 48 మంది పేదలకు, అర్హులకు పట్టాలు కానివ్వకుండా చేసినందుకు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ అట్టి పట్టాలను రద్దు చేయడం సంతోషకరమన్నారు. భూభకాసురుల నుండి ప్రభుత్వం తిరిగి



భూమిని స్వాధీనం చేసుకోవడం, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కబ్జాదారుల కోరల్లో నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకోనేందుకు కృషిచేసిన ఆర్డిఓ మంథని, ముత్తారం మండల తహసిల్దార్, రెవెన్యూ అధికారులందరికీ పేరుపేరునా నిరుపేద ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. మా తాతల తండ్రుల నుండి ఇదే భూమిపై గత 80, 90 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా మాకు పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. వెంటనే అక్రమార్కులను ఉద్యోగం నుండి తొలగించి, అరెస్టు చేసి వారి నుండి రెవిన్యూ రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేద రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన జీలకుంట సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి

15.28 లక్షల మహిళా సమాఖ్య భవనం ప్రారంభం

విద్యాలయాల అభివృద్ధికి పెద్దపీట

విప్ చింతకుంట విజయరమణ రావు





ఓదెల,ప్రభాతవార్త:ఓదెల మండలం జీలకుంట గ్రామంలో రూ. 15.28 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని శుక్రవారం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా జీలకుంట గ్రామ బీజేపీ పార్టీ నాయకులు సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డితో పాటు వార్డు సభ్యులు బంగారి పద్మా శ్రీనివాస్ వారి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు తదువరి ఓదెల మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన అదనపు డార్మిటరీ మరియు టాయిలెట్స్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి, మహిళల ఆర్థిక స్వావలంబనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆనాడు మహిళా సంఘం భవన నిర్మాణానికి 2.5 గుంటల స్థలాన్ని దానం చేసిన దివంగత మల్లారెడ్డి త్యాగాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా ఈ మహిళా భవనానికి ఖిభూదాత మల్లారెడ్డిఖి పేరు పెట్టాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. మహిళల సౌకర్యార్థం ఈ భవనానికి కాంపౌండ్ వాల్, మెట్లు, ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణానికి అదనపు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులను ఆగస్టు 15 లోపు ప్రారంభించి, దసరా పండుగ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జీలకుంట నుండి పందిల్ల వీళ్ళే రోడ్డు పనులను త్వరలోనే పూర్తిస్థాయి బీటీ రోడ్డుగా మారుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు గత రెండున్నర ఏళ్లలో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ. కోటికి పైగా నిధులు మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో ప్రతి గల్లీలోనూ రోడ్డు ఉండేలా చూస్తామన్నారు. పాఠశాల స్థలం అన్యాక్రాంతం కాకుండా కాంపౌండ్ వాల్ రెండు నెలల్లో పూర్తి చేయిస్తామన్నారు. అలాగే పెద్దపల్లి కి వచ్చే ప్రధాన రహదారి పనులను పూర్తి చేసి, వారం రోజుల్లో నిధులు క్లియర్ చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ఎమ్మెల్యే వివరించారు. జీలకుంట గ్రామంలో 2026 27 సంవత్సరానికి రూ. 54 లక్షల బ్యాంక్ లింకేజీ, రూ. 80 లక్షల స్త్రీనిధి రుణాలు అందించామన్నారు. అలాగే 202324 కాలానికి సంబంధించి 1,579 మహిళా సంఘాలకు రూ. 227.42 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. గ్రామంలో కొత్తగా 313 మందికి రేషన్ కార్డులు, లబ్ధిదారుల డివిజన్ పూర్తి చేశామన్నారు. కస్తూరిబా పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని సంక్షేమ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు గొప్ప స్థాయిలో నిలవాలని కోరుకున్నారు గతంలో సాగునీటి కోసం రైతులు అల్లాడి పోయేవారని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాల్వల ద్వారా నిరంతరాయంగా నీరు అందించడం వల్ల ఈసారి ప్రతి రైతుకు అధిక దిగుబడి రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పిట్టల రవికుమార్ సర్పంచులు కనికి రెడ్డి సతీష్ పల్లె కనకయ్య, నిమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,కాంట్రాక్టర్ విజేందర్ రెడ్డి, కందుల సదాశివ్, ఆలయ కమిటీ డైరెక్టర్లు తీర్థాల రాజా రామ్ కట్కూరి సమ్మిరెడ్డి జిలుక రవీందర్ శ్రావణ్ కుమార్ ఈరవేణి రవి తాళ్లపల్లి శ్రీనివాస్ బైరి రవి చింతం కుమారస్వామి తీర్థాల వీరయ్య కొండ్ర లక్ష్మ ణ్ రాచర్ల రమేష్ మీనుగు సంతోష్ రాచర్ల రాకేష్ అసంశెట్టి కృష్ణ,పిట్టల నర్సింగ్ కందుల అశోక్ కేజీబీవీ ఎస్ఓ జ్యోతి పాఠశాల సిబ్బంది ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు

రామగిరి ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సింగరేణి, ఎన్‌టిపిసి, టిజిఆర్‌టిసి, ఎన్‌పిడిసిఎల్, జెన్‌కో, అల్ట్రాటెక్ తదితర పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూస్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉద్యోగుల సదస్సు హైదరాబాద్ ఎల్.బి.నగర్‌లోని స్వకులశాలి సమాజ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.టీపీయూస్ రాష్ట్ర కమిటీ సూచనలు, మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని 18 జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చారిత్రాత్మక సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా 500 మందికి పైగా పద్మశాలి ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సదస్సులో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల సమీక్ష, పద్మశాలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఉద్యోగ, సామాజిక సమస్యలపై విస్తృతంగా చర్చించి, హక్కుల సాధన, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చేశారు. ఈ సదస్సుకు పెద్దపల్లి జిల్లా నుండి ప్రతినిధులుగా టీపీయూస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య, సహాయ కార్యదర్శి డా. దుబాసి విష్ణుమూర్తి, జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, జూనియర్ లెక్చరర్ డా. వల్లాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అన్ని రంగాల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు టీపీయూస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతే మన బలమని, రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.



గిరిజన భూముల పరిరక్షణకు సర్పంచ్ దంపతుల కృషి అభినందనీయం

ముత్తారం, ప్రభాతవార్త:



గిరిజన భూముల పరిరక్షణకు ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి దంపతుల కృషి అభినందనీయమని వెంకటేశ్వర్ల పల్లి గిరిజనులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఓడేడ్ గ్రామ పంచాయితీలోని వెంకటేశ్వర్ల పల్లిలో సర్వే నంబర్ 402 లో జరుగుతున్న భూ వివాదంలో గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత, బీఆరఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డిని రాజకీయ స్వలాభం కోసమని విమర్శించడంపై గిరిజనులు స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో సీలింగ్ భూములుగా ప్రకటించినప్పుడు తమ తాతల తండ్రుల నుండి ఆ భూమిని సాగుచేసుకున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు భూములకు డిమాండ్ పెరగడంతో ఆ భూములు తమవేనని కొందరు దొంగ పట్టాలు సృష్టించి చదును చేసుకొని పంట సాగు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీలింగ్ భూములను చూడడానికి ఈ నెల 23వ తేదిన వచ్చిన కలెక్టర్ కు వినతి పత్రం కూడా ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో కూడా ఈ భూమిపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు కలెక్టర్ కు వినతి పత్రాలు ఇచ్చామని కానీ ఏ అధికారీ కూడా తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తూ తమకు న్యాయం చేయడం కోసం పేద ప్రజల అభివృద్ధికి అహర్నిశ్యలు కష్ట పడుతున్న సర్పంచ్ దంపతులను విమర్శించడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకొని తమకు న్యాయం చేసేవిధంగా సహకరించాలని కోరారు.

కొడంగల్ కృతజ్ఞత సభకు విప్ విజ్జన్న ను ఆహ్వానించిన ఉద్యమకారులు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావును మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల 28న కొడంగల్‌లో నిర్వహించనున్న కృతజ్ఞత – అభినందన సభకు రావాలని ఆహ్వానించారు.తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కల్పించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు ప్రారంభించడం, అలాగే జి.ఓ. నెం. 679 అమలు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సభను కొడంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఫోరం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ రాష్ట్ర కార్యదర్శి, స్టీరింగ్ కమిటీ సభ్యులు కందుల సదాశివ్ పటేల్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి కందుల అశోక్ పటేల్, వేల్పుల కుమార్ యాదవ్, నాగపూర్ రవి గౌడ్, చింతం స్వామి, బుద్దే మహేష్, తీర్థాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం పెద్దచెరువును సందర్శించిన జిల్లా కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శి

బయ్యారం,జూన్26,ప్రభాతవార్త:

బయ్యారం పెద్దచెరువుని మహబూబాబాద్‌జిల్లా కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు సందర్శించారు. చెరువులో నీటి కాలువలు ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం వలన వర్షాపాతం తక్కువగా ఉంటుందని ప్రభుత్వం చెబుతున్న క్రమంలో రైతులు ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పప్పుధాన్యాలు, కూరగాయల సాగు, మెట్ట పంటల సాగువైపు మొగ్గుచూపాలన్నారు. తొందరపడి పెట్టుబడి పెట్టి నష్టపోవద్దని సూచించారు. బయ్యారం చెరువు కాలువలు అధ్వన్నంగా ఉన్నాయని తూములు మరామత్తులు చేయించాలన్నారు. రెవెన్యూమంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను కలసి వినతిపత్రం అందజేస్తామన్నారు.

గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించిన వేములకుర్తి గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని వేములకుర్తి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులు గ్రామదేవతలైన మహాలక్ష్మి, గంగమ్మ, తాతమ్మ అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన వీధుల గుండా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గోల్లెం నిర్వహించగా, దప్పు వాయిద్యాల నడుమ అమ్మవార్లకు చీరలు, సారెలు, పూజా సామగ్రిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. పలు ప్రాంతాల్లో పోతరాజుల విన్యాసాలు భక్తులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామస్తులు, మహిళలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, గ్రామానికి ఎలాంటి ఆపదలు, అనర్థాలు రాకుండా గ్రామదేవతలు కాపాడాలని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామానుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి మురళి, ఉపాధ్యక్షుడు మెగిలి దేవదాస్, కోశాధికారి అన్నరపు రాజిరెడ్డి, రైటర్ పెంట మహేష్, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దేశాయ్ బీడీ ఫ్యాక్టరీ తరలింపును నిలిపివేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లిలో 35 ఏళ్లుగా కొనసాగుతున్న దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ బీడీ ఫ్యాక్టరీని కోరుట్లకు తరలించకుండా యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీ తరలింపు వల్ల సుమారు 2,500 మంది బీడీ కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని, మహిళా కార్మికులు, బీడీ టేకేదారులు ఇబ్బందు లు ఎదుర్కొంటారని తెలిపారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఫ్యాక్టరీ తరలింపును నిలిపివేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి మోలానా జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత ఉపాధ్యక్షులు మునుగోరి హనుమంతు జిల్లా కోశాధికారి ఎండి ముక్రం ఎండి అలీ ఎండి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏఈ మణిదీప్

మాడుగులపల్లి, జూన్ 26 ప్రభాత వార్త

మాడుగులపల్లి 33 బై లేవన్ కే వీ, చెరువుపల్లి, ఇందుగుల, ఆగమోత్కూర్, బొమ్మకల్, పాముల పాడు సీత్యా తండా, సబ్ స్టేషన్ ల పరిధిలో గ్రామాలకు, శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నివుదల చేయడం జరుగుతుందని, గృహ, వ్యవసాయ, పరిశ్రమల, వినియోగ దారులు సహకరించగలరని మాడుగులపల్లి విద్యుత్ ఏఈ మణిదీప్ ప్రకటనలో తెలిపారు.

ఎంజీయూ అవుట్‌సోర్సింగ్ నియామకాలపై విచారణ జరపాలి

: అఖిలపక్ష విద్యార్థి సంఘాలు



నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూన్ 26 మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో జరిగిన అవుట్‌సోర్సింగ్ నియామకాలపై వచ్చిన ఆరోపణలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని పారదర్శకంగా విచారణ జరిపించాలని ఎంజీయూ అ ఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు (ఎంఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేశారు. రోస్టర్, రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా అమలయ్యాయా అనే అంశాన్ని స్వతంత్ర సంస్థతో విచారించి, అక్రమాలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నెల 28న నల్గొండ జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై స్పందించి, యూనివర్సిటీ అభివృద్ధి, ఖాళీ పోస్టుల భర్తీ, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ వినతులను పలుమార్లు యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన చేపట్టి ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మాచర్ల సుధీర్ మాదిగ, పీడీఎస్‌యూ నాయకుడు హర్షవర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు కర్రెం రవికుమార్, వంశీ, విష్ణోష్, వైష్ణవ్, సురేష్, కిరణ్ పాల్గొన్నారు.

మొహర్రం స్ఫూర్తి మానవత్వానికి మార్గదర్శకం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూన్ 26



మొహమ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్ ప్రాణత్యాగం మానవత్వం, త్యాగనిరతికి ప్రతీక మొహర్రం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలకు పునరంకితం కావాలనే సందేశాన్ని ఇస్తుంది. మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నార్కెట్‌పల్లి మండలం కొండపాకగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పీర్లను గ్రామ మాజీ సర్పంచ్ కొమనబోయిన మల్లేష్ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇంటి ముందుకు వచ్చిన పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ, కులమత భేదాలకు అతీతంగా సోదరభావం, ఐకమత్యానికి ప్రతీకగా జరుపుకునే పీర్ల పండుగ సమాజంలో సామరస్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

బీబీనగర్, జూన్ 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పీర్ల పండుగను శుక్రవారం ఘనంగా జరుపు కున్నారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాఘవాపురం, జైనపల్లి, మహదేవపురం తదితర గ్రామాల్లో కులమతాలకతీతంగా వేడుకలను జరుపుకున్నారు. పీర్ల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో పేర్లను ఊరేగించారు. పీర్లు ఎత్తుకున్న వారు పీర్ల ఊరేగింపులో పూనకాలతో ఊగిపోయారు. భక్తులు పీర్లకు దట్టీలు, ప్యాతాలు సమర్పించారు. సాయంత్రం పీర్లను నిమజ్జనం చేశారు. సర్పంచులు, నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



23వ వార్డులో ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాల పంపిణీ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో శుక్రవారం ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్ పాల్గొని వార్డు ప్రజలకు ఫారాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు పద్మ, లహరి ల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. అనంతరం మహమ్మద్ రైసుద్దీన్ మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరికి పారదర్శకంగా దరఖాస్తు ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఫారాలను పూర్తిగా, సరైన వివరాలతో నింపి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు,నాయకులు లతీఫ్, శ్రీనివాస్, ఖాన్, సాజిద్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు.



మెట్‌పల్లి, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టించి,పేదల సొంతింటి కల నెరవేర్చిందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని 6వ వార్డులో షేక్ మొహరా బేగం సదుల్లా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ఎక్కడలేని విధంగా మన తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిచడం జరుగుతుందని, ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్,కౌన్సిలర్ బత్తుల నరేష్,గుడి కందుల అజయ్, మాసుల ప్రవీణ్,మైలారం రాము,కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జి జాకీర్,షకీల్, మహేందర్,తదితరులు పాల్గొన్నారు

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ఈ నెల 29న హైదరాబాద్ లో ఐఅండ్ పిఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు కట్కూరి మల్లేశం అన్నారు.ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులను చిన్న చూపు చూస్తూ కనీసం జిల్లాలో అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు కూడా కార్డులు ఇవ్వకుండా ఉన్నత వర్గాల జర్నలిస్టులకు మాత్రమే ఇస్తున్నారని,రాష్ట్రములో అక్రెడిటేషన్ కార్డు జారీ విషయములో దళిత,గిరిజన జర్నలిస్టుల పై వివక్ష చూపిస్తు కార్డుల పంపిణీలో తీవ్ర అన్యాయం చేస్తున్నారని,జర్నలిస్టుల పిల్లలకు పిల్లలకు ప్రభుత్వమిస్తున్న టువంటి రాయితీలు కూడా వర్తించడం లేదని,రైల్వే పాస్ లు ఇవ్వడంలేదని,అన్నారు. జీతభత్యాలు లేక సేవలు అందిస్తున్నారంటే అది కేవలం ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టు లని తెలిపారు.

సిరిసిల్లలో ఘనంగా మొహరం వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మొహరం వేడుకలు ఘనంగా నిర్వ హించారు. శుక్రవారం పీరీలను తీసుకొని వాడవాడల తిరుగుతూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. పెద్దలు, చిన్నలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాల మధ్య పీరీల ఊరేగింపు సాగగా, పట్టణం అంతా పండుగ వాతావరణం నెలకొంది . పీరీల పండుగ సందర్భంగా సిరిసిల్ల పట్టణ వీధులు ఉత్సాహం, భక్తితో కళకళలాడాయి.

వరుణదేవా.. కరుణించు!

ఉపాధి కూలీల బతుకమ్మ ఆట

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలో వర్షాలు కురవాలని కోరుతూ ఉపాధి హామీ కూలీలు శుక్రవారం వినూత్నంగా బతుకమ్మ ఆడి వరుణదేవుడిని ప్రార్థించారు.కూలీ పని అనంతరం మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నారు.వర్షాభావంతో నాటిన విత్తనాలు మొలకెత్తక రైతులు,కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు కురిసి చెరువులు,కుంటలు నిండాలని,వ్యవసాయం కళకళలాడాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,ఉపాధి కూలీలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక,సాంప్రదాయ వాతావర ణంలో జరిగింది.

ప్రత్యేక ఓటరు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,జూన్26,ప్రభాతవార్త:

భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటురు నమోదు ప్రక్రియ నెల రోజుల పాటు కొనసాగనుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు కొండపల్లి కృష్ణవేణి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెంలో బిఎల్ఓలు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా పొలింగ్ కేంద్రాల పరిధిలో బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు బిఎల్ఓలకు అవసరమైన సమాచారం, సంబందిత పత్రాలు అందించి ఓటరు నమోదును విజయవంతం చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేత

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం భరత్‌నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లను స్థానిక సర్పంచి చిట్యాల దేవేంద్ర వెంకన్న చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రొసీడింగ్ లుఅందుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి,స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల దేవేంద్రవెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి,యూత్ నాయకులు చేలకలపేల్లి భానుభాను,గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు,నరేష్,శిరీష తదితరులుపాల్గొన్నారు.

టిఆర్‌పి బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు మొగిలి బాబు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన పోస్టర్ ను విడుదల చేశారు.సభకు మండలములోని అన్ని గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలిరావాలని కోరారు.బీసీలు,ఎస్సీలు,ఎస్టీలు, మైనార్టీల హక్కులు,రాజ్యాధికార సాధనే సభ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామ స్థాయి నుంచి విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని నాయకత్వం ఆదేశించిందన్నారు.ఈ సభ పార్టీ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.అందరూ ఐక్యంగా కృషి చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'సర్'.. మొదలైంది

బయ్యారం,జూన్26,ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమంలో భాగంగా బయ్యారం, చింతోని గుంపు, జగత్రావుపేట గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి ఎన్యుమరేషన్ ప్రక్రియను బయ్యారం మండల తహశీల్దారు నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాలు, అవగాహన కరపత్రాలు ప్రతి ఇంటికి సక్రమంగా పంపిణీ అవుతున్నాయా ఫారం నింపే విధానంపై ఓటర్లకు సరైన అవగాహన కల్పిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తహశీల్దారు సూచించారు. ప్రతి బీఎల్ఓ రోజువారి లక్ష్యాలతో ఇంటింటి సర్వే సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు అధికారులకు అందించారు. అవసరమైన సూచనలు అధికారులకు అందించారు. ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా ప్రజలు సహకరించాలని తహశీల్దారు నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ప్రజాప్రతినిధులు, ఓటర్లు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,జూన్26,ప్రభాతవార్త:

బయ్యారం మండలం కస్తూరినగరంకు చెందిన ఉపాధ్యాయుడు మాలోతు నరేష్-సౌందర్య వివాహ వేడుకకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్య ప్రవీణ్‌నాయక్, రవినాయక్, మోహన్‌జీ, బిక్షం, ఉప సర్పంచ్ కృష్ణ, నాగేశ్వరరావు, మంగిలాల్, సురేష్, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

మండలంలో ఘనంగా మొహర్రం వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండల కేంద్రముతో పాటు రేపాక,



ఓబులాపురం, వల్లంపట్ల, రహీం ఖాన్‌పేట, గాలిపల్లి, పెద్దలింగాపూర్ తదితర గ్రామాలల్లో మొహర్రం వేడు కలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలావా వద్ద సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు.హిందూ,ముస్లిం సోదరులు కలిసి వేడుకల్లో పాల్గొని సామరస్యాన్ని చాటారు.గ్రామ ప్రధాన వీధుల గుండా పీర్ల ఊరేగింపులు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ



పెద్దలు ప్రజలకు శాంతి, సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

దాచారం పాఠశాలకు గ్రీన్‌కో ఎనర్జీస్ ఫౌండేషన్ చేయూత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త ఇల్లంతకుంట మండలంలోని దాచారం



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రీన్‌కో ఎనర్జీస్ ఫౌండేషన్ రూ.1.33 లక్షల విలువైన పెయింటింగ్ సామాగ్రిని శుక్రవారం అందించినట్లు ప్రధానోపా ధ్యాయులు బాలాగౌడ్ తెలిపారు.పాఠశాల భవనం అందంగా,ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఈ సామగ్రిని అందజేశారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు,గ్రామస్థులు ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ కుడుముల రేణుక కొనియాడారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఇలాంటి సహకారం ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రీన్‌కో ప్రతినిధులు అజిత్, గణేష్,ఉప సర్పంచ్ అనిత,సురేష్,రమేష్,రమాకాంత్,హారిక ఉన్నారు.

ఘనంగా బిఆర్ఎస్ నేత బర్త్డే వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ మాజీ ఉప సర్పంచ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్వాల సాయిరాం బర్త్డే ను పురస్కరించుకొని ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం స్థానిక బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు భోజనం వడ్డించి వారి నుండి అలువాల సాయిరాం ఆశీర్వాదం పొందారు.జన్మదినాన్ని సేవా దినోత్సవంగా మార్చుకోవడమే నిజమైన వేడుక" అనే సందేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు,గ్రామస్తులు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు..

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రారంభంతో నెరవేరిన బీర్‌పూర్ మండల ప్రజల చిరకాల స్వప్నం

- పేదల గడప వద్దకే మెరుగైన వైద్యం
- మంత్రి అడ్లూరి , డాక్టర్ సంజయ్ కుమార్

బీర్‌పూర్ ప్రభాతవార్త





బీర్‌పూర్ మండల కేంద్రంలో ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో జగిత్యాల జిల్లాను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీతో పాటు 450 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి హామీ ఇచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మారుమూల మండలాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలు అందిస్తామని, రానున్న రోజుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగంగా పూర్తి చేశామని, ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, కేడిసిసి జిల్లా నెంబర్ ముప్పాల రామచంద్ర రావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాజగోపాల్ రావు, స్థానిక సర్పంచ్ హరీష్, మరియు వివిధ శాఖల అధికారులు , వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు సరఫరా చేసిన విక్రయించిన నేరం

- సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం
- 3కే రన్‌కు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మాదకద్రవ్యాలు సరఫరా చేసిన విక్రయించిన నేరమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురువారం యాంటీ డ్రగ్స్ 3కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్, జిల్లా అధికారులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వివేకానంద స్టేడియం (ఓల్డ్ బస్ స్టాండ్) నుంచి ప్రారంభమైన 3కే రన్‌ను జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు కొనసాగిన ఈ రన్‌లో వందలాది మంది యువత ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై తమ వంతుపాత్ర నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీసే అత్యంత ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ "డ్రగ్స్‌కు నో చెప్పుదాం - ఆరోగ్యవంతమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 3 కే రన్‌లో విజేతలుగా నిలిచిన యువతకు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామిండ్ల వాణి శ్రీనివాస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

దుమాల గంగారాం మాదిగ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల అధ్యక్షుడు బండారి నరేష్ మాదిగ ఆధ్వర్యంలో సంద్రాలపల్లి గ్రామంలో మాదిగ సంఘం ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని అన్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో పాటు వివిధ కారణాల వల్ల విద్యకు దూరమైన యువతను తిరిగి చదువుల వైపు మళ్లించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే మాదిగ సమాజం అన్ని రంగాల్లో పురోగతి సాధించగలదని పేర్కొన్నారు. అలాగే, జూలై 7న జరగనున్న ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి కిషన్ మాదిగ, కొడిమ్యాల మండల అధికార ప్రతినిధి బొక్కెం శ్రీనివాస్ మాదిగ, బెక్కం బాబు, ఆలియాలు సురేష్, సురేష్, మాల్యాల పవన్, తైదల రామ్, బెక్కం సిద్దు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

భక్తిశ్రద్ధల మధ్య ముగిసిన

మొహర్రం వేడుకలు

వైభవంగా రేచపల్లి పీర్ల నిమజ్జనము



సారంగపూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని రేచపల్లి గ్రామం లో గత పది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో సాగుతున్న మొహర్రం (పీర్ల పండుగ) వేడుకలు శుక్రవారం (ఆషూరా) సాయంత్రం ఘనంగా ముగిశాయి. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకల ముగింపు ఉత్సవంలో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ పురవీధుల్లో శోభాయాత్ర:ముగింపు వేడుకల్లో భాగంగా పీర్ల చావిడి నుండి పీర్లను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఉంచి గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. గ్రామ మహిళలు ఇళ్ల ముందట నీళ్ల చల్లి, ముగ్గులు వేసి పీర్లకు స్వాగతం పలికారు. భక్తులు పీర్ల కింద నుండి దూరి తమ మొక్కులు తీర్చుకున్నారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి సాంప్రదాయ డప్పు చప్పుళ్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపును ముందుకు నడిపారు.కన్నీటి వీడ్కోలు - నిమజ్జనం:ఊరేగింపు అనంతరం పీర్లను ఊర చెరువుకి తరలించారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తుల జయధ్వానాల మధ్య పీర్లను పవిత్రంగా నిమజ్జనం చేశారు. పది రోజుల పాటు ఆధ్యాత్మిక సందడిని పంచిన పీర్లకు భక్తులు కన్నీటితో వీడ్కోలు పలికారు. వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామ పెద్దలు, శాంతిభద్రతలను మండల ఎస్సై గీత పర్యవేక్షించారు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కారుణ్య నియామక

ఉద్యోగులకు కౌన్సిలింగ్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త

కన్న తల్లిదండ్రులను పోషిస్తామని అఫిడవిట్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ సర్వీసులోనే ఉంటూ మరణించిన తండ్రి/తల్లి, మరియు అనారోగ్యంతో మెడికల్ ఇన్ వాలిడేషన్ పొందిన ఉద్యోగుల స్థానంలో ఉద్యోగాలు పొంది ఆ తల్లి దండ్రులను నిరాదరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో వారు తమ తల్లి దండ్రుల ను పోషిస్తు,బాగోగులు చూసుకుంటామని సమ్మతించి ఒప్పంద పత్రాలు సమర్పించి వెంట తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రానికి శుక్రవారం జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, డివిజన్ మండలాలకు చెందిన వివిధ జిల్లాల్లో ఉద్యోగాలు చేస్తున్న కొడుకు లను హరి అశోక్ కుమార్ పిలిపించి తల్లి దండ్రులను పోషించక పోతే సంబందించిన ఉద్యోగ నియామక అధికారులయిన జిల్లాల కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తే సస్పెండ్ తో పాటు ఉద్యోగాల నుంచి డిస్మిస్ అవుతారని హెచ్చరించారు. ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం 2026 ను వివరిస్తూ హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రతి నిధులు గౌరిశెట్టి విశ్వనాథము,పి. సి హన్మంత రెడ్డి, వి.ప్రకాష్ రావు,ఎం. డి. యాకూబ్,రాధ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించిన బిల్లా తన్వితa...

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త :

ఇటీవల రాజమండ్రి నగరము లోని ఎస్సీఎం కళాక్షేత్రంలో నిర్వహించిన కళా సమ్మేళనం 2026నృత్య ప్రదర్శన పోటీలలో అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ బహుమతి సాధించిన హుజురాబాద్ నివాసి బిల్లా తన్వితను హుజరాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్థానిక పద్మాలయ క్లాత్ షోరూంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ



జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ నాట్యాచార్యుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణ పొంది రాజమండ్రి నగరంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన పోటీలలో తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ స్థానాన్ని సాధించి హుజురాబాద్ ప్రాంతానికి వన్నె తెచ్చిన బిల్లా రాజ్ కుమార్ దీప్తిల ముద్దు బిడ్డ బిల్లా తన్వితను జేఏసీ పక్షాన హృదయపూర్వకముగా అభినందనలు తెలిపారు. చిన్నారి తన్విత ఇకముందు కూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి నృత్య ప్రదర్శన పోటీలలో మరెన్నో బహుమతులు సాధించి హుజురాబాద్ కీర్తి పతాకాన్ని ఉన్నత శిఖరాలలో రెపరెపలాడించి ఈ ప్రాంతానికి జాతీయస్థాయిలో ఉన్నతమైన గుర్తింపు తీసుకు రావాలని ఆకాంక్షి చినారు. కళతో పాటు విద్యలో కూడా రాణించి ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకుని రావడమే కాకుండా సమాజంలో మంచి గుర్తింపు పొందాలని అభిప్రాయ పడినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, పల్లె ప్రశాంత్, తాటిపాముల కనకయ్య, దేవసాని ప్రియదర్శిని, మంద బిక్షపతి, దొంత హరికిషన్, మంచికట్ల విజయ్ కుమార్, గాజర్ల బుచ్చిరాజం, మావునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి, జీవన్ కుమార్, పోగు సమ్మయ్య, రజినీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కొత్తపెల్లి బాలాజీ చేనేత సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం.....

బాలాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా కొలిపాక సంపత్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల బాలాజీ చేనేత సహకార సంఘం పాలకవర్గ ఎన్నికలు శుక్రవారం రోజున ఎన్నికల అధికారి అరుణ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎన్నికల్లో పాలకవర్గ ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు.అధ్యక్షుడిగా కొలిపాక సంపత్, ఉపాధ్యక్షుడిగా ఆడెపు రాజయ్య, కోశాధికారిగా వల్లంపట్ల బాబు పాలకవర్గ సభ్యులుగా మూడుతనపెల్లి రమేష్,శ్రీరాం రాజు, మహారాజు స్వరూప , శారద, ఒల్లాల రజిత, ముడుతనపల్లి రాజమణి లు ఎన్నిక కాగా వీరిని కోర్కల్ చేనేత సంఘం అధ్యక్షులు సత్యనారాయణ జమ్మికుంట చేనేత సంఘం అధ్యక్షులు రమేష్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ చేనేత సంఘ మాజీ అధ్యక్షుడు కొంపల్లి రాజయ్య, సంఘ నాయకులు ఆడవు రాజనర్స తదితరులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

మడిపల్లిలో ఇంటింటికి ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం బిఎల్ఓ లు, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ సర్వే అసిస్టెంట్లు ఇంటింటికి తిరిగి ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ అసిస్టెంట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మ్యాకమల్ల ఆశోక్ గ్రామ సర్పంచ్ పసుల

డ్రగ్స్ రహిత సమాజం మన మనందరి బాధ్యత

చిగురుమామిడి, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం శుక్రవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే సురేష్ అధ్వ



ర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతి రేక దినోత్సవాన్ని మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రపం చవ్యాప్తంగా ప్రజలకు, దేశ యువత మత్తు పదార్థాలు దూరం గా వుండాలి అని నవ సమాజ నిర్మాణం దేశ ప్రజల సామాజిక బాధ్యత అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్ ,జిల్లా సీనియర్ నాయకులు వంగర మల్లేశం, సర్పంచ్ లు కాటం సంపత్ రెడ్డి,అలువాల శంకర్, నవాబుపేట ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్,గ్రామ అధ్యక్షులు, వంగ కనకయ్య, ఎలగందుల లక్ష్మన్, కానవేని శివ కుమార్, వెంకన్న,నరాల రాజయ్య,వడియాల సుధాకర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు గోగురి మురహరి రెడ్డి,పుల లచ్చిరెడ్డి ,దోమ శ్రీనివాస్ రెడ్డి,భగవాన్ ప్రసాద్, ఖాతాతిరుపతి, కవ్వంపెల్లి సంజీవ్, గజ్జల రాములు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీతంపేట గ్రామంలో నూతన బస్టాండ్ ప్రారంభోత్సవం...

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ఇల్లందుకుంట మండలం సీతంపేట గ్రామంలో గత చాలా కాలంగా బస్టాండ్ సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు ఎండకు, వానకు ఇబ్బందులు పడుతుండగా, ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బక్కతట్ల లక్ష్మి రవిందర్ ల చొరవతో శుక్రవారం సీతంపేట వాస్తవ్యులైన చందా పారిజాతం విశ్వనాథం ఆర్థిక సహాయం (2 లక్షల) తో నూతన బస్టాండ్ ను నిర్మాణం చేశారు. సర్పంచ్ లక్ష్మి రవిందర్ లు తమవంతుగా 20వేల రూపాయలు అందించారు.ఈ నూతన బస్టాండ్ నిర్మాణం చేయడం పట్ల గ్రామ సర్పంచ్ లక్ష్మి రవిందర్ దాతలను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రాము ప్రజలు శుభాకాంక్షలు తెలియచేశారు. గ్రామంలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు దాతలకు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి రవిందర్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.



తిరుమలవెంకటేష్ జమ్మికుంట ఏఎంసీ డైరెక్టర్ ఎగ్గెటి సాధనానందం కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన అధ్యక్షుడు సూర్య తేజరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి కుమారస్వామి,మంగ అశోక్ ,పంజాల ప్రవీణ్,అప్పాల మధు, బిఎల్ఓ లు భోగ కరుణ, గంగారపు అరుణ, నమ్మిళ్ల కవిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా రాపాక ప్రవీణ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా రాపాక ప్రవీణ్ నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు శుక్రవారం అధికారిక నియామక ఉత్తర్వులను జారీ చేశారు. గతంలో మానకొండూర్ మండల బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన ప్రవీణ్, ప్రస్తుతం మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ ఉపసర్పంచ్గా, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్సీ) అడ్వైజరీ ప్యానెల్ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కునేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, కార్యకర్తలకు రాపాక ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామ దేవతలకు జలాభిషేకం...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలంలోని మక్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్



ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు మహిళలు జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడాలని గ్రామ ప్రజలు పాడి పంటలతో సంతోషంగా జీవించాలని వర్షాలు పడితే రైతులు సకల జీవులు సమస్త ప్రజలు ఆనందంగా జీవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు అందరు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

బిజెపి జిల్లా మోర్చా అధ్యక్షునిగా ఆకుల..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఆకుల రాజేందర్ కు ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ లకు బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ను జమ్మికుంట బీజేపీ యువ మోర్చా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తూర్పాటి శంకర్, కోడేటి అనిల్, సిరియాల విజయ్, కనవేన గోపి, గుండేటి శ్రీధర్, కొండ్ల నాగేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



అర్హులంతా ఓటర్లుగా నమోదు కావాలి..

సర్పంచ్ శ్రీనివాస్ పిలుపు

ఇల్లందకుంట, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభమని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం సామాజిక బాధ్యత అని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలోని 214వ బూత్ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు ఓటర్ నమోదు ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత



శక్తివంతమైన ఆయుధమని, అభివృద్ధి చెందే సమాజ నిర్మాణంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామంలో ఒక్క అర్హుడైనా ఓటరు జాబితాకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) కలాలి స్వప్న మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానాల ప్రకారం ఫారం6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం8 ద్వారా సవరణలు, ఇతర సంబంధిత ఫారాల ద్వారా అవసరమైన మార్పులు చేసుకోవచ్చని వివరించారు. ప్రజలు సరైన ఆధార పత్రాలతో ముందుకు వచ్చి నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఓటర్ నమోదు ఫారాలను అందజేశారు. గ్రామంలో ఎన్నికల అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఉత్సాహంగా స్పందించి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులకు పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలు చేపడుతున్నట్లు నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో గంధం రవీందర్, తోటరాజు, వేముల ప్రవీణ్ రెడ్డి, పంతాటి శంకర్, వేముల హనుమయ్య, ఎడ్ల తిరుపతి, ఆకుల రాము పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ఘనముక్కులలో ఆలయ వార్షికోత్సవం....

.శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయం.

వీణవంక, ప్రభాత వార్త:

వీన వంక మండలం లోని ఘనముక్కుల గ్రామములోని శ్రీ శంకర భవాని ఆలయములో 22 వార్షికోత్సవం శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ జిన్నారపు శివకుమార్ ఆధ్వర్యములో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామికి కల్యాణోత్సవం, అన్నదానం ,గ్రామ పురవీధుల గుండా రథోత్సవం ఊరేగింపు జరిగింది. ఉదయం ఆరు గంటలకు అఖండ దీపారాధన, గణపతి హోమం లాంటి తదితర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు సాయంత్రం ఉత్సవ మూర్తులైన శివ పార్వతులను గ్రామ పురవీధులకుండా నృత్యాలు, కోలాటాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ సభ్యులు, మహిళ భక్తులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.



వానలు పడాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో శుక్రవారం ప్రజలు వానలు కురవాలని కోరుతూ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికి వాన చినుకు రాకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా రైతులు ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట జరిగిన ప్రాంతంలో ప్రత్యేక



పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు. తమ గ్రామాన్ని చల్లగా చూడాలని, కావలసినన్ని వర్షాలు కురవాలని వేడుకున్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

-- సామాజిక కార్యకర్త వేణుగోపాల్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

నేటి యువకులు మత్తు పదార్థాలకు బానిస కారాదంటూ హుజూరాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్ శుక్రవారం పట్టణంలో సైకిల్ పై ప్లకార్డు పెట్టుకొని ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ వీధుల గుండా ఆయన సైకిల్ పై తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇంతే కాకుండా ప్రజలు గుమిగూడే ప్రాంతాల్లో, బస్టాండ్, సినిమా థియేటర్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు ప్రస్తుత



తరుణంలో చాలా మంది యువకులు అలవాటు పడి బానిసలుగా మారుతున్నారని, వారిని మార్చాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. కేవలం పోలీసులు, అధికారులు మాత్రమే కాకుండా పౌరులుగా మనం కూడా వారిని దురలవాట్లకు మొగ్గకుండా చూడాలని అన్నారు. తన వంతు బాధ్యతగా సైకిల్ పై ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రథమ బహుమతి సాధించిన నృత్య కళాకారుని తన్వితకు సన్మానం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఇటీవల రాజమండ్రి ఎంసీఏ కళాక్షేత్రంలో జరిగిన కళా సమ్మేళనం 2026లో ప్రథమ బహుమతి పొందిన బిల్ల తన్వితను, తల్లిదండ్రులను శుక్రవారం బిసి జేఏసి ఆధ్వర్యంలో సన్మానించారు. నృత్యంలో మంచి ప్రావీణ్యత సంపాదించి అనేక బహుమతులు పొంది గొప్ప పేరు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు రాజ్ కుమార్ దీప్తి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న, చిలుకమారి శ్రీనివాస్, సాగర్, ప్రశాంత్, ప్రియదర్శిని, భిక్షపతి, ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి, జీవన్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో సర్ ప్రోగ్రాం సర్వే ప్రారంభం...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 177 పోలింగ్ స్టేషన్ ను శుక్రవారం రోజున " సర్ " ప్రోగ్రాం సర్వే ప్రారంభం కాగా ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఆర్డిఓ జలజ కుమారి, తహసిల్దార్ సుధాకర్, గిరిధవార్ శంకర్, జి పి ఓ శ్రావణ్ తో పాటు బిఎల్వోలు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



నేను దళిత మహిళ సర్పంచ్ అయినందుకే..

తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. సర్పంచ్ కస్తూరి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సంవత్సరాల నాటి ఎండిపోయిన రావిచెట్టు ప్రాణసంకటంగా మారడంతో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తీర్మాణం చేసి చెల్పూర్ గ్రామసర్పంచ్‌కి తీర్మాణం పత్రం ఇవ్వగా ఈ మేరకు గ్రామపంచాయితీ సర్వసభ్య సమావేశంలో అమోదించి, ప్రభుత్వ నిబంధనలకు లోబడి చెట్టును



తొలగించుటకు ఆన్‌లైన్‌లో పర్మిషన్ తీసుకోవడం జరిగిందని గ్రామసర్పంచ్ వంతడుపుల కస్తూరి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు రావిచెట్టును తొలగిస్తున్న క్రమంలో ఆ పక్కనే ఉన్న ఎండిపోయిన మరో టేకుచెట్టు ప్రమాదకరంగా కొమ్మలు విరిగి విద్యార్థుల మీద పడుతుండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల మౌకిక విజ్ఞప్తుల మేరకు టేకుచెట్టును తొలగించడం జరిగిందని, ఆ టేకుచెట్టు రెండు ముక్కలను పంచాయితీ ఆవరణలో భద్రపర్చడం జరిగిందని సర్పంచ్ కస్తూరి వెల్లడించారు.

రావిచెట్టు కొట్టేసే క్రమంలో టేకుచెట్టు ఎండిపోయిన కొమ్మలు విరిగిపడడం జరిగిందని, ఎవరి అవసరాలకు గానీ, ఎలాంటి దురుద్దేశంతో గానీ టేకుచెట్టును నరకలేదని ఎండిపోయిన చెట్టు విద్యార్థులకు ప్రాణసంకటంగా మారడం వల్లనే తొలగించడం జరిగిందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రాణసంకటంగా మారిన చెట్టును పంచాయితీ తీర్మాణం చేసి ఆన్‌లైన్‌లో వాల్ట చట్టం నిబంధనలకు లోబడి పర్మిషన్ తీసుకుని చెట్లు తొలగించడం జరిగిందన్నారు. ఇక్కడ ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు కానీ, ఎలాంటి తప్పిదాలు గానీ లేవని సర్పంచ్ వెల్లడించారు. గ్రామసర్పంచ్‌పై నిబంధనలు ఉల్లఘించి చెట్లుకు నరికివేసారని తనపై ఫిర్యాదు చేయడం తనను బాదించిందన్నారు. అందులో కొందరి గౌరవ వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి వారు చేసినట్లుగా ఫిర్యాదులో చూపించడం చట్టపరంగా తప్పన్న విషయం ఫిర్యాదుదారులు గమనించాలన్నారు. నేను గ్రామసర్పంచ్ ఒక దళిత మహిళను అయినందుకే పలు విధాలుగా అవరోదలు సృష్టిస్తున్నారని నేను చట్టానికి కట్టుబడి ఒక విద్యావంతురాలిగా, బాధ్యత గల సర్పంచ్‌గా తన విధులను నిర్వర్తిస్తున్నానని, తనపై బురద చల్లేవారిపై చట్టపరంగా, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామసర్పంచ్ వంతడుపుల కస్తూరి తన ప్రకటనలో పేర్కొన్నారు.

అనారోగ్యంతో పాత్రికేయుని తల్లి మృతి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్ కు చెందిన సీనియర్ పాత్రికేయుడు గూడూరి కొండాల్ రెడ్డి తల్లి గూడూరు లక్ష్మి (85) అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించింది. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుంది. కాగా ఆరోగ్యం క్షీణించడంతో ఆమె తుది శ్వాస విడిచింది. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి తల్లి లక్ష్మి మృతి చెందడంతో శుక్రవారం ఆయనను హుజూరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, టౌన్ సిఐ కరుణాకర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, హుజూరాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ గందె శ్రీనివాస్, నాయకులు పోరెడ్డి శంకర్ రెడ్డి, సర్పంచ్ కె. మల్లారెడ్డి, దేవస్థాన కమిటి చైర్మన్ కొలిపాక శంకర్, సొల్లు దశరథం, రాకేష్, తిరుపతి రెడ్డి, పాత్రికేయులు పరాంకుశం కిరణ్ కుమార్, మండల యాదగిరి, కేసిరెడ్డి నరసింహా రెడ్డి, అల్లి నరేందర్, దేవేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సృజన్, భరణి, ధన రెడ్డి, టియుడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర నాయకులు కే. బాబురావు, మల్లారెడ్డి, స్వామి రెడ్డి తదితరులు పాల్గొని పరామర్శించారు.



గంజాయి లేని సమాజమే లక్ష్యం

పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి
విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల వ్యతిరేక మానవహారం
పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





గంజాయి లేని సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖని వన్‌టౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, అష్టలొద్దీన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని మున్సిపాలిటీ జంక్షన్ వద్ద గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ రమేష్ హాజరై విద్యార్థులతో కలిసి మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గోదావరిఖని సబ్‌డివిజన్‌లో మానవహారం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గత 6 నెలలుగా పోలీసులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రగ్స్, గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే డయల్100 లేదా 1908కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజాన్ని, ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. ఏసీపీ రమేష్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని నేరస్తులుగా కాకుండా బాధితులుగా చూడాలని అన్నారు. మత్తువ్యసనానికి గురైన వారిలో ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి, ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా డీఅడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు వ్యసనానికి గురైన వారిని గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే, వారిని సంబంధిత ఆసుపత్రులు, డీ అడిక్షన్ సెంటర్లకు తరలించి వైద్య చికిత్స, కౌన్సెలింగ్, పునరావాసం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యసనాన్ని శిక్షల ద్వారా కాకుండా చికిత్స ద్వారా నిర్మూలించడం సాధ్యమవుతుందన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొంటూ, డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం నిర్వహణ సందర్భంగా కొంతమంది వాహనదారులకు స్వల్ప అసౌకర్యం కలిగినప్పటికీ సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గంజాయి నియంత్రణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, సమాజ భద్రత కోసం ప్రజలు పోలీసులకు నిరంతరం సహకరించి, సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మనోహర్, అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న 'బూత్ డే' నిర్వహిస్తున్నట్లు, ఆ తర్వాత 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కల పంపిణీ కోసం జిల్లాలో 381 బూత్‌లు, 25 మొబైల్ టీమ్స్, 24 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి చిన్న పిల్లల వివరాలను సేకరించాలని, ?ముఖ్యంగా వలస కూలీలు, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగంలో పనిచేసే వారి పిల్లలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండే అవకాశం ఉన్నందున, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్ల వంటి రద్దీ ప్రదేశాలలో ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రయాణికులకు కూడా సేవలందించాలని, ?ఈ ప్రక్రియలో వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారుల సమన్వయం తప్పనిసరి అని, ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని,అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వార్డుమెంబర్లకు నెలకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వాలి

- వార్డుమెంబర్స్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వేణుగోపాల్‌రెడ్డి

తరిగొప్పుల, జూన్ 26 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ వ్యవస్థలో ప్రత్యక్షంగా ప్రజలచే ఎన్నుకోబడిన వార్డు మెంబర్లకు నెలవారీ రూ.5వేలు గౌరవ వేతనం కేటాయించాలని వార్డు మెంబర్ల జిల్లా అధ్యక్షుడు పింగిలి వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ వ్యవస్థ కీలకమని, అందులో వార్డు మెంబర్లు నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్నారని తెలిపారు. ప్రతివార్డులో సేవా కార్యక్రమాలు చేస్తున్నా కనీస గౌరవంకూడా దక్కడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు గౌరవ వేతనం ఉన్నట్లే గ్రామాల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన ప్రతివార్డు మెంబర్‌కు రూ.5వేల గౌరవవేతనం అందించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా వార్డు మెంబర్లందరూ ఐక్యంగా ఉండి తమన్యాయమైన డిమాండ్‌కోసం పోరాటం చేస్తామని పింగిలి వేణుగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

- సీఐ ముస్కు అబ్బయ్య

నర్మెట, జూన్ 26 ప్రభాతవార్త :

యువత మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని సీఐ ముస్కు అబ్బయ్య అన్నారు. ప్రపంచ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలీస్‌స్టేషన్ నుంచి నర్మెట్ట చౌరస్తావరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. యువత గంజాయి, డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాలకు అలవాటుపడి తమ కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు రవాణా వినియోగం నేరమని చట్టపరమైన శిక్షలకు గురికావద్దని తెలిపారు. డ్రగ్స్, గంజాయి తదితర మాదకద్రవ్యాలపై సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని 8712671111 నెంబర్‌కు గాని సమాచారం అందించాలని, వారిపేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నైనాల నాగేష్, సిబ్బంది రాజు, భూక్య భాస్కర్, విజయ్, కిరణ్, శంకర్, ఈగల్‌ఫోర్ టీం యువత నాయకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఆరెపల్లి రాహుల్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆరెపల్లి రాహుల్ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. నియామక పత్రాన్ని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా ఆరెపల్లి రాహుల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కోఆర్డినేటర్ కొరివి అరుణ్ కుమార్ సహా తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ఎస్సీ సెల్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న 'బూత్ డే' నిర్వహిస్తున్నట్లు, ఆ తర్వాత 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కల పంపిణీ కోసం జిల్లాలో 381 బూత్‌లు, 25 మొబైల్ టీమ్స్, 24 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి చిన్న పిల్లల వివరాలను సేకరించాలని,ముఖ్యంగా వలస కూలీలు, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగంలో పనిచేసే వారి పిల్లలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండే అవకాశం ఉన్నందున, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆలయ అభివృద్ధికి అడ్డుపడితే సహించేదే లేదు

ఓదెల,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని చైర్మన్ చీకట్ల మొండయ్య పాలకవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సంద ర్భంగా ఆలయం చుట్టూ 24 ఫీట్ల సిసి రోడ్డు మంజూరు కాగా ఇట్టి నిర్మాణానికి కొంతమంది కావాలనే అడ్డుపడుతున్నారని గతంలో ఉన్న సీసీ రోడ్డు ఇప్పుడు దాని పరిణామం పెరగడంతో కొంతమంది ఆలయానికి చెందిన విలువైన భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇది తగదని ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆలయ అభివృద్ధికి ఎవరు అడ్డుపడిన ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు రోడ్డు నిర్మాణ పనులలో ఆక్రమంగా తన పొలంలోకి వస్తుందని కొంతమంది వాదన చేయడంతో కొంతసేపు గందరగోళం ఏర్పడి పనులు నిలిచిపోయాయి వెంటనే. పాలకవర్గ సభ్యులు శుక్రవారం స్పందిస్తూ ఆలయానికి సంబం ధించిన భూములు కొన్ని ఆక్రమణకు గురవుతున్నాయని ఆలయ భూములను ఆక్రమించుకుంటూ ఆలయ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మండిపడ్డారు ఏది ఏమైనా పనులు జరగాల్సిందేనని పనులకు ఎవరు అడ్డం వచ్చిన ఊరుకునే ప్రసక్తే లేదని పనులను ముందుకు సాగించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య పాలకవర్గ సభ్యులు. జిలక రవీందర్ తీర్థాల రాజారామ్ కట్కూరు సమ్మిరెడ్డి వీర వేణి రవి ముదిరాజ్ కొండ శ్రీనివాస్ తాళ్ల పెళ్లి శ్రీనివాస్ శ్రవణ్ కుమార్ గంట రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు



సరస్వతీ నిలయాల్లో... చదువుల యజ్ఞం మారదా?

బడుల ఆలన పాలనా లేదు...

పర్యవేక్షణ అంతకంటే లేదు..

ప్రైవేటుకు ఊతం....

ప్రభుత్వంకు విఘాతం

అలంకారప్రాయంగా మారిన మండల విద్యా వనరుల కేంద్రం

పూర్తిస్థాయి విద్యాధికారులు రారు.... ఇన్చార్జి అధికారులు కనిపించరు

ప్రైవేటు బడుల్లో అభద్రతాభావంలో విద్యార్థులు

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆరాటం....

ప్రోత్సాహం ఇవ్వని అధికారులు

ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు...

నిద్రావస్థలో కిందిస్థాయి అధికారులు?

చొప్పదండి,ప్రభాతవార్త:

ఒక ప్రక్క సర్కారు బడుల బాబు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ వాటికోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే... ఆ పథకాలు సత్ఫలితాలు ఇచ్చేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచాల్సి ఉండగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అటువైపే చూడడం లేదన్న ఆరోపణలు కొనసాగుతున్నాయి. గత పనులు, నేరుగా జరుగుతున్న పనుల నుంచి మొదలుకొని, పాఠశాలల భద్రత వరకు మండల, జిల్లా



అధికారులు పర్యవేక్షి ంచాలి. ఒక పక్క విద్యాసంబంధ శిక్షణ తరగతుల నిర్వహణ నుంచే ప్రతి విద్యార్థి మెరుగైన అభ్యసన సామర్థ్యాలు సాధించేవరకు నిషిత పరిశీలన చేయాలి కానీ అధికారులు ఈ విషయమే మరిచిపోయారు. అధికారుల పర్యవేక్షణ ఉంటేనే ఉపాధ్యాయుల ఉత్తమ బోధనతో విద్యా ప్రణాళికలు సమర్థంగా అమలవుతాయి. ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు సద్వినియోగం అయ్యేలా అధికారులు చూసినప్పుడే సరస్వతీ నిలయాల్లో చదువు యజ్ఞం కొనసాగి నిరుపేద విద్యార్థుల బతుకుల్లో భవిష్యత్ కాంతి వెలుగుతుంది. పాఠశాలల పరిశీలన, తనిఖీ, విద్య అభివృద్ధిపై ఉపాధ్యాయుల శిక్షణ, తరగతుల నిర్వహణ, విద్యార్థుల్లో సృజనాత్మకతను పదును పెట్టేలా విద్యా కార్యక్రమాలు అమలు చేయడం, విద్యార్థులను ఫీల్డ్ విజిట్ కు తీసుకెళ్లడం, అభ్యసనా సామర్థ్యాల వర్యవేక్షణ, విద్యా ప్రమాణాలు పెంపొందించేలా విద్యా ప్రణాళికలు అమలు చేయడం, మండల పాఠశాలల అనుమతులపై ఆరా తీయడం, ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత పుస్తకాలు, ఇతర వాటిని విద్యార్థులకు అందేలా చూడడం, డిజిటల్ బోధన పరికరాలు సమకూర్చడం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ సక్రమంగా అమలు అయ్యేలా చూడటం, బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న భద్రతాపరమైన అంశాలపై అవగాహన కల్పించడం, విద్యార్థుల ప్రగతి నివేదికలు పరిశీలించడం, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ ల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం, బడి బయట పిల్లల గుర్తింపు, బడిలో చేర్పించే ప్రక్రియ పరిశీలన తో పాటు అనేక విధులను విద్యాధికారులు నిర్వర్తించాల్సి ఉంటుంది. కానీ వీటిని ఆచరణలో పెట్టడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటు ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రభుత్వం అందించే ప్రణాళికలను సరైన క్రమంలో అమలు చేయకపోవడం వల్లే నేడు ప్రభుత్వ విద్యపై ప్రజల్లో ఆదరణ లేకుండా పోయిందన్న అపవాదు ఉంది. మరో ప్రక్క ప్రైవేట్ పాఠశాల అనుమతుల నిబంధనలు తుంగలో తొక్కి ఇష్ట రాజ్యంగా నిర్వహిస్తుండటం, వాటిపై కనీస పర్యవేక్షణ చేస్తూ కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే నేడు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు అభద్రతాభావంలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రజల నుండి విమర్శలు తలెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం సైతం ప్రైవేటు కు ఊతం ఇస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలలకు విఘాతం కలుగుతుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ప్రైవేటు వద్దు ప్రభుత్వం ముద్దు అంటూ కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం చేస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తుంటే ఉన్నతాధికారుల నుంచి వారికి మద్దతు లేకపోవడం విచారకరం. ప్రభుత్వం పూర్తిస్థాయి మండల విద్యాధికారులను నియమించకపోవడం, ఇన్చార్జి విద్యాధికారుల ను నియమించడం వల్ల నేడు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆలనా పాలనా లేక, పర్యవేక్షణ లేక మండల విద్యా వనరుల కేంద్రాలు నేడు ఉత్సవ విగ్రహాలు అయ్యాయి. కార్యాలయంకు ఎప్పుడు పోయినా మండల విద్యాధికారి కనిపించరు, కేవలం ఖాళీ కుర్చీ దర్శనం ఇస్తుంది. ఇదేమిటని అడిగితే నాకు పాఠశాలలో డ్యూటీ ఉంది అక్కడే చేయాల్సి వస్తుంది దీనివల్ల కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు ఇబ్బందిగా మారిందని పేర్కొంటుండడం విచారకరం. కార్యాలయంలో కేటాయించేందుకే సమయం లేని ఇన్చార్జీలకు ఇక పాఠశాల పర్యవేక్షణ ఎలా సాధ్యం అవుతుందో అంటూ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంది. పూర్తిస్థాయి మండల విద్యాధికారులను నియమించి ఆటు ప్రైవేటు పాఠశాలలను సరైన దారిలో పెట్టి, ఇటు ప్రైవేటు పాఠశాలలపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగి నిరుపేద విద్యార్థులకు సరస్వతీ యజ్ఞం అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.



బీరం పల్లెకు 1కోటి50 లక్షలతో ప్రతిపాదనలు

వార్తా పత్రికలో ప్రచురించిన వార్తకు స్పందన ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



బాహ్య ప్రపంచమే తెలియని ఆ పల్లెకు సంబంధాలే కరువు అనే శీర్షికన వార్తావత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పల్లె ప్రజల కోరిక మేరకు రోడ్డుకై కోటి 50 లక్షల రూపాయల ప్రతిపాదనలను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వానికి పంపారు. మండలంలో అతి ప్రధాన సమస్య కావడంతో సత్వరంగా సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో పల్లె ప్రజలు కోరడంతో పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి కీచులాటపల్లి వెళ్లే రహదారికి ఎక్స్టెన్షన్ రహదారిగా 1100 మీటర్ల రోడ్డును నిర్మించేందుకు ఒక కోటి 50 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. అలాగే పల్లె ప్రజలకు బీరం పల్లె నుండి డి 86 కాలువ వెంబడి రేవల్లి రెగ్యులేటరీ వరకు పల్లె ప్రజల సౌకర్యార్థం రోడ్డున నిర్మించేందుకు కూడా మరో ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. 1100 మీటర్ల రోడ్డు నిర్మాణానికి త్వరగా మంజూరు అయ్యేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల తరబడి పల్లె ప్రజలను పట్టించుకోని ఏ ప్రజా ప్రతినిధి కూడా కనీసం ఇటువైపు వచ్చిన పాపాన పోలేదు, కానీ విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అప్పటికప్పుడు ప్రతిపాదనలు పంపి మా సమస్యను తీర్చేందుకు కృషి చేయడం గర్వకారణమని, వారికి సర్వదా రుణపడి ఉంటామని బీరంపల్లి ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు పల్లె ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కొత్తకొండ శ్రీనివాస్ (39) అనే గీతా కార్మికుడు జీవనోపాధి కోసం రోజువారి పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కేసమయం ప్రమాదవషత్తు కాలుజారి కిందపడితీవ్ర గాయాల పాలయ్యాడు,దీంతో అక్కడే మండువలోని తోటి గీత కార్మికులు హుటాహుటిన చేరుకుని జగిత్యాల ప్రభుత్వహాస్పిటల్ కు తరలించారు, తీవ్రం గా గాయపడ్డ కార్మికుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ మాధురి

మల్యాల/ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంను శుక్రవారం సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ మాధురి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న అడిషనల్ కలెక్టర్ మాధురి శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

మల్యాల లో ఘనంగా మొహర్రం వేడుకలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలో శుక్ర వారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా అంగడి బజారు సమీపంలోని పేరీల వద్ద స్థానికులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు,కాగా,పండుగ సందర్భంగా పలువురు పులి ఇతర వేషా ధారణ తో సందడి చేశారు, కాగా పోటాపోటీగాపెద్ద పులుల సందడినీ స్థానికులు ఆసక్తిగా తిలకించారు,

ఎమ్మెల్యే సత్యం చిత్ర పటంకు పెద్ద పులుల పాలాభిషేకం!

మల్యాల/ప్రభాత వార్త



మల్యాల మండలం నూకపల్లి గ్రామం సోలార్ పైలట్ విలేజ్ గా ఎంపిక చేసిన సందర్భంగాశుక్రవారం నూకపల్లి సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ ఆధ్వర్యం లో గాంధీ చౌరస్తా వద్ద సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటం కు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు,ఇదిలావుండగా,మొహర్రం పండుగ సందర్భంగా పెద్ద పులి వేషధారణలో ఉన్న ఎమ్మెల్యే సత్యం అభిమానులు కూడాపాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు,

కరెంటు కష్టాలకు బాధ్యులు ఎవరు..? సెస్‌దా.. ఎన్‌పీడీసీఎల్‌దా..?

రెండేళ్లుగా అసిస్టెంట్ హెల్పర్ లేక లింగంపల్లి రైతుల అవస్థలు..

అధికారుల నిరక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం....

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో గత రెండేళ్లుగా అసిస్టెంట్ హెల్పర్ పోస్టు ఖాళీగా ఉండడంతో రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ లైన్లలో తలెత్తుతున్న లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, ఫ్యూజ్ కాలిపోవడం వంటి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే మరమ్మతులు చేపట్టే సిబ్బంది లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత గ్రామమైన లింగంపల్లిలో వరి సాగు చేసే రైతులు విద్యుత్ అంతరాయాలతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు సకాలంలో నీరు అందక దిగుబడిపై ప్రభావం పడుతోందని, విద్యుత్ సమస్యల కారణంగా రాత్రి వేళల్లో కూడా పొలాల వద్దే కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు.గ్రామంలో చిన్నపాటి విద్యుత్ లోపం ఏర్పడినా మరమ్మతుల కోసం గంటల తరబడి, కొన్నిసార్లు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. సమస్యలను సెస్ అధికారులకు తెలియజేస్తే ఎన్‌పీడీసీఎల్‌ను సంప్రదించాలని, ఎన్‌పీడీసీఎల్ అధికారులను ఆశ్రయిస్తే సంబంధిత సిబ్బంది లేరని చెప్పడంతో అసలు బాధ్యత ఎవరిదో తెలియక రైతులు అయోమయంలో పడుతున్నారు.అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సెస్ డైరెక్టర్ స్వగ్రామమైన లింగంపల్లిలోనే అసిస్టెంట్ హెల్పర్ పోస్టు రెండేళ్లుగా ఖాళీగా ఉండడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పలుమార్లు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన కూడా ఈ సమస్యపై స్పందించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అసిస్టెంట్ హెల్పర్ పోస్టు భర్తీ, విద్యుత్ అంతరాయాల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులను పలుమార్లు కోరినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రజల సమస్యలపై సర్పంచ్ నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే స్పందించి గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.వ్యవసాయ సీజన్‌లో విద్యుత్ సమస్యలు మరింత తీవ్రంగా మారుతున్నాయని, పంటల సాగుకు ఆటంకం కలగడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న అసిస్టెంట్ హెల్పర్ పోస్టును భర్తీ చేసి, గ్రామంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు, గ్రామస్థులు ప్రభుత్వాన్ని, సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నారు.

ధాన్యం కుంభకోణంలో సర్పంచ్ ఫోరం కన్వీనర్ హస్తం..?

వైరల్ వీడియోలతో కొత్త మలుపు

సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంచలనం సృష్టించిన ధాన్యం కుంభకోణం రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. ఈ వ్యవహారంలో కోనరావుపేట సర్పంచుల ఫోరం కన్వీనర్ బోయిని దేవరాజు పాత్ర ఉందని, అపరెల్ పార్క్‌లో ధాన్యం బస్తాల మళ్లింపులో ఆయన ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారనే ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలతో మరింత బలపడుతున్నాయని కోనరావుపేట మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ ఆరోపించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాపేట ఐకేపీ కేంద్రం నుంచి రైతుల పేర్లపై మొత్తం 467 ధాన్య బస్తాలను ట్రక్ షీట్, ట్రాన్స్‌పోర్ట్ పత్రాల ఆధారంగా వ్యాన్ డ్రైవర్ బుట్టం ప్రభాకర్‌కు అప్పగించారు. నిమ్మపల్లి ఏఎంసీ గోదాంలో ఖాళీ లేకపోవడంతో ఐకేపీ సిబ్బంది సూచన మేరకు ధాన్యాన్ని అపరెల్ పార్క్ గోదాంకు తరలించారు.అపరెల్ పార్క్‌లో అన్‌లోడ్ జరుగుతున్న సమయంలో 25 బస్తాలు దిగిన అనంతరం, మల్కాపేటకు చెందిన తాడు శ్రీనివాస్, జంగిటి రాములు అనే వ్యక్తులు వచ్చి 89 బస్తాలను నిలిపివేసి, మిగిలిన ధాన్యాన్ని మరో లారీలోకి తరలించాలని ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. డ్రైవర్ నిరాకరించినప్పటికీ, సర్పంచ్ బోయిని దేవరాజును అక్కడికి తీసుకువచ్చి, గోదాం ఇన్‌చార్జితో కలిసి ట్రక్ షీట్ రసీదులో 89 బస్తాలను తగ్గించి కొత్తగా ఎంట్రీ చేసి, ఆ బస్తాలను మరో లారీలోకి ఎక్కించినట్లు ఆరోపణలు ఉన్నాయని చంద్రయ్య గౌడ్ తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, వాటిని కూడా విచారణలో భాగంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం మళ్లింపులో ఎవరి పాత్ర ఉన్నా వారిని చట్టం ముందు నిలబెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు

ప్రతి ఒక్కరు సహకరించాలి

మరిపెడ,జూన్26,ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని సీఐ పవన్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని మరిపెడ పోలీసులు ప్రజలతో కలసి బైక్‌ర్యాలీ నిర్వహించి కార్గిల్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువజన శకినత కలిగిన దేశం భారతదేశమని, యువతను గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడగలిగితే దేశ భవిష్యత్తును రక్షించినట్లే అన్నారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలకు సంబందించి సమాచారం అందించే వారికి రూ.5వేల నగదు నజరానా అంజేస్తామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గంద్రాతి సతీష్, ప్రభాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పంటమార్పిడితో అధిక లాభాలు

గార్ల,జూన్26,ప్రభాతవార్త:

పంటమార్పిడి పద్ధతిలో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర రైతులకు సూచించారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటమార్పిడి వలన నేల సారవంతం పెరుగుతుందని, పప్పుధాన్యాల సాగు వలన పంటలు నత్రజని స్థిర పరిచి నేలలో పోషకాలు పెరుగుతాయని దీంతో చీడపీడల వ్యాదులు తగ్గి కలుపు నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. రైతులు మెలైన విత్తనాలు ఎంచుకొని యాజమాన్య పద్ధతులను అవలంబించడం, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, విత్తన మేళను సద్వినియోగం చేసుకోవాలని, రసాయన ఎరువులను మితంగా వాడి సేంద్రియ ఎరువులను అవలంభించాలని, నానో యూరియా, నానో డిఏపిని పంటలలో విరివిగా వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, డిలర్లు, ఏఈవోలు పాల్గొన్నారు.

ప్రభుత్వం సూచించిన వరి రకాలను సాగుచేయాలి

బయ్యారం,జూన్26,ప్రభాతవార్త:

రైతులు ప్రభుత్వం సూచించిన వరి రకాలను సాగుచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర అన్నారు. శుక్రవారం బయ్యారం మండలం కొత్తపేట రైతువేదికలో నిర్వహిస్తున్న రైతుమేళాను సందర్శించి రైతులకు విత్తనాలు, ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి సమతూల్య ఎరువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, నానో యూరియాను ప్రొత్సహించాలన్నారు. ఎల్‌నినో ప్రభావం వలన రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం మండలానికి తొలిసారిగా వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారిని రైతులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.రాజు, ఏఈవోలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎఫ్‌డీఆర్ నిధులతో పూర్తయిన చెక్‌డ్యాం పునరుద్ధరణ

మరిపెడ,జూన్26,ప్రభాతవార్త:

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ చొరవతో ఆఖేరువాగుపై భారీ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఎఫ్‌డిఆర్ నిధులతో చేపట్టిన పురుషోత్తమాయగూడెం చెక్‌డ్యాం మరామత్తు పనులు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్‌రెడ్డి శుక్రవారం చెక్‌డ్యాంను సందర్శించి పనులను పరిశీలించారు. మరామత్తు పనులను విజయవంతంగా పూర్తిచేసిన షేక్ అఫ్జల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పటేల్ దుర్గయ్య, సర్పంచ్ వల్లందాస్ వెన్నెలనాగరాజు, శ్యామ్, రామ్మూర్తి, శ్రీనివాసచారి,అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

వైద్య చికిత్స కోసం లక్ష 15 వేలు మంజూరు

చందుర్తి/ ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన ఎంజాల ప్రశాంత్ వైద్య చికిత్స కోసం లక్ష 15,000 ఎల్ వో సి ని శుక్రవారం అందజేసినట్లు చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ తెలిపారు, ప్రశాంత్ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య చికిత్సకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినట్లు గొట్టే ప్రభాకర్ తెలిపారు, ప్రశాంత్ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రశాంత్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో ఇంతియాజ్ ఖాన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 4 క్రికెట్ అకాడమీ ల ఏర్పాటు లో భాగంగా జగిత్యాల జిల్లాలో క్రికెట్ అకాడమీ మంజూరు చేయగా అకాడమీ ఏర్పాటుకు స్థల పరిశీలన కోసం జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో ఇంతియాజ్ ఖాన్ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడ మైదానం అభివృద్ధి కి కృషి చేయాలని,క్రీడాకారులకు అనువైన క్రీడా స్థలాలను పరిశీలించాలనీ సూచించారు.జిల్లా కలెక్టర్ గారు ఇదివరకే క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని,మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి క్రికెట్ అకాడమీ మైదానం ఏర్పాటు విషయం ఇదివరకే తెలపడం జరిగింది అని,అకాడమీ ఏర్పాటుకు మంత్రిగారు సైతం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్,ఎమ్మార్వో హకీమ్,కౌన్సిలర్ చాంద్ పాషా, కుసరి అనిల్,శ్రీరామ్ బిక్షపతి,జగిత్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ జలపతి,ట్రెజరర్ రౌతు గంగాధర్,యశ్వంత్,తదితరులు ఉన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

గార్ల,జూన్26,ప్రభాతవార్త:

క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యాయనం చేసి నిరంతరం ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు సుంకరి వీరయ్య అన్నారు. స్థానిక వర్తకసంఘం భవన్‌లో రెండవరోజు కొనసాగుతున్న సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ గత ఎన్నికల్లో అనేక హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండుసంవత్సరాలు గడుస్తున్నా నేటికి అమలు చేయలేదని విమర్శించారు. దేశంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక పేద, మద్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, మరోపక్క నిత్యవసర సరుకుల ధరలు పెరుగడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం శిక్షణ తరగతుల్లో భాగంగా పార్టీ చరిత్ర, మార్క్సిస్టు సిద్ధాంతం, సమకాలిన రాజకీయ పరిస్థితులు, ప్రజా ఉద్యమాల నిర్మాణం, కార్యకర్తల బాధ్యతలపై విశ్లేషణాత్మక అవగాహన కల్పించారు.

మంథని ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధం

తన గన్మెన్లను తొలగించుటలో మంత్రి శ్రీధర్ బాబు హస్తం

బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి

మంథని ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గ ప్రజల కోసం తాను ప్రాణ త్యాగం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని తన ఉనికిని లేకుండా చేయడానికి మంత్రి శ్రీధర్ బాబు తన గన్మెన్లను రాజకీయ కుట్రతో తొలగించాడని బిజెపి రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి ఆరోపించారు.శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007 నుంచి తనకు భద్రత కల్పించారని, 2017లో 2+2 సెక్యూరిటీ మంజూరు చేశారని తెలిపారు. 2017లో నక్సల్స్ నుంచి తనకు ముప్పు ఉందని పత్రికా ప్రకటనలు వచ్చిన నేపథ్యంలో భద్రత కొనసాగిందన్నారు. ప్రస్తుతం ఎలాంటి కారణం చెప్పకుండా భద్రతను ఉపసంహరించడం రాజకీయ ఒత్తిడితో జరిగిందని ఆరోపించారు. తనకు ఏదైనా అపాయం జరిగినా లేదా భౌతిక దాడి జరిగినా అందుకు మంత్రి శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని అన్నారు. 2010లో జిల్లా పరిషత్ సమావేశంలో పుట్ట మధూకర్‌పై జరిగిన దాడి ఘటనలో రాజకీయ కుట్ర కోణం దాగి ఉందని చల్ల నారాయణరెడ్డి ఆరోపించారు. అనంతరం పుట్ట మధూకర్ తూర్పు మండలాల వైపు పాదయాత్ర చేపట్టిన సమయంలో ఆయనపై దాడి చేయాలని శ్రీనుబాబు తనను ప్రేరేపించారని పేర్కొన్నారు. ఆ ఉద్దేశంతో కొందరితో కలిసి వాహనాల్లో బయలుదేరినప్పటికీ మార్గమధ్యంలో జరిగిన ప్రమాదంతో తనకు కనువిప్పు కలిగి వెనక్కి తిరిగివచ్చానని తెలిపారు. ఒకవేళ ఆ దాడి జరిగి పుట్ట మధూకర్‌కు ఏదైనా జరిగి ఉంటే తాను కూడా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొని జైలుకు వెళ్లాల్సి వచ్చేదని భావించి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నానని పేర్కొన్నారు.మంత్రి శ్రీధర్‌బాబు బయటకు మృదుస్వభావి, సౌమ్యుడు, అభివృద్ధి ప్రదాతగా ప్రజల్లో పేరు తెచ్చుకున్నప్పటికీ, రాజకీయంగా ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకునే విధానాన్ని అనుసరిస్తున్నారని ఆరోపించారు. ఎవరిపైనా నేరుగా దాడి చేయాలని చెప్పకుండా తన ప్రవర్తన ద్వారానే చుట్టూ ఉన్న కార్యకర్తలు, నాయకులను రెచ్చగొట్టే స్వభావం ఆయనలో ఉందని ఘాటుగా విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయించడంలో శ్రీధర్‌బాబు దిట్ట అని కూడా ఆరోపించారు. అదే తరహాలో ఇప్పుడు తనపై కూడా భౌతిక దాడి జరిగే అవకాశం కల్పించేందుకే తనకు ఉన్న గన్‌మెన్లను తగ్గించే చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. తన భద్రతను ఉద్దేశపూర్వకంగానే తగ్గించారని, తనపై శారీరకంగా లేదా భౌతికంగా ఏదైనా దాడి జరిగితే అందుకు పూర్తి బాధ్యత మంత్రి శ్రీధర్‌బాబుదేనని చల్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాజకీయంగా తనను అణచివేసే కుట్రలో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, తన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను కోరారు.గతంలో తనపై వివిధ పోలీస్ స్టేషన్లలో ఒకే తరహా కేసులు నమోదు చేయించారని, వాటిలో అధిక భాగం కేసులను హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. అధికారాన్ని ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. మంథని నియోజకవర్గంలో పోలీసు వ్యవస్థపై రాజకీయ ప్రభావం పెరిగిందని, ప్రతిపక్ష నాయకులపై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో నక్సలిజం ముప్పు లేదని ప్రభుత్వం చెబితే ప్రజల నాయకుడిగా చెప్పుకునే మంత్రి శ్రీధర్‌బాబుకు, ఆయన సోదరుడు శ్రీనుబాబుకు భారీ భద్రత, గన్‌మెన్లు ఎందుకు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. శ్రీనుబాబు పర్యటనల సందర్భంగా స్థానిక సీఐలు, ఎస్‌ఐలు రాజమర్యాదలు చేస్తున్నారని విమర్శించారు.మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుల పర్యటనల సందర్భంగా ప్రభుత్వ వనరులను భారీగా వినియోగిస్తున్నారని కూడా ఆరోపించారు. శ్రీనుబాబు మంథనిలో పర్యటిస్తే సుమారు రూ.5 లక్షల వరకు, మంత్రి శ్రీధర్‌బాబు పర్యటిస్తే రూ.10 లక్షల వరకు వ్యయం అవుతోందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గమంతా శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుల పేర్లతో ఏర్పాటు చేస్తున్న భారీ ప్లెక్సీలు, ప్రచార ఏర్పాట్లపై కూడా పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చిస్తున్నారని ఆరోపించారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన రాగుల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, రామగాళ్ల మధు, అలువోజు దేవేందర్, తాత బాలు, చల్ల సమ్మయ్య తదితరులున్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో నమోదు కావాలి

కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు

మంథని ప్రభాతవార్త: అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని మంథని మున్సిపల్ నాలుగవ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం నాలుగో వార్డ్ పరిధిలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు సవరణ ప్రక్రియ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ సర్వే నిర్వహించి వారికి సహాయ సహకారాలు అందించారు . అర్హత ఉన్న ప్రతిఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా బిఎల్ఓలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రజలందరూ సహకరించి అవసరమైన వివరాలు అందించాలని కోరారు.



మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

30 సంవత్సరాల కల నెరవేరిన వైనం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెండవ వార్డులో రోడ్డు నిర్మాణానికి 30 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ప్రజలకల మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నెరవేరిందని గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి కృష్ణవేణి నరేష్ రావు అన్నారు. శుక్రవారం దుబ్బపల్లి గ్రామంలోని రెండోవార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఈ రోడ్డు లేక రెండో వార్డు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడ రోడ్డు నిర్మాణానికి గత కొన్ని సంవత్సరాలు నుండి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో రోడ్డు ప్రారంభించడంతో రెండో వార్డు సభ్యులు సంతోషం పడుతున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న గ్రామ ప్రజల కోరిక నెరవేరిన సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మంథని వార్త



మృతుల కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే

రామగిరి ప్రభాతవా



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. గ్రామానికి చెందిన ఇట్టవేన ఓదెలు. అసం నర్సయ్య.మరుపాక రమేష్.వీరవేణి రాయమల్లు. ఇరు కొమురయ్య.కుర్ర ఎల్లయ్య మృతిచెందగా వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాల లు వేసి నివాళులర్పించారు. వారి మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే లింగంపల్లి రఘు కాలు ఫ్రాక్చర్ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శంకేషి రవీందర్, బిఆర్ఎస్ నాయకులు బొంకూరి పోషం. బూరుగు రాజు.మల్యాల మోహన్, రెండ్ల కుమారస్వామి ఇరుగురాల సంతోష్. రెండ్ల రమేష్. యటా భూమేష్. రోడ్డ శ్రీనివాస్ దామెశ్రీనివాస్,అసం రాము.శీలం పరిశయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం నాగారం గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధుల క్రింద రూ.10 లక్షల తో శుక్రవారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎరుకల లలిత వెంకటస్వామి, వార్డు సభ్యులు, మంథని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాగారం గ్రామానికి రూ.10 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు నాగారం గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పీరిలను దర్శించుకుని మొక్కులు చెల్లించిన డీసీసీ కార్యదర్శి బుచ్చన్న పటేల్

రామగిరి ప్రభాతవార్త



మొహరం పండుగ సందర్భంగా రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలోని పీరిలను శుక్రవారం డిసిసి కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్ దర్శించుకుని, సంప్రదాయబద్ధంగా మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారో గ్యాలతో ఉండాలని, గ్రామంలో ఐకమత్యం, సామరస్యం, శాంతి నెలకొనాలని ప్రార్థించారు. మొహరం పండుగ స్ఫూర్తి అయిన సోదర భావం, మతసామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు.

సేవా కార్యక్రమాలే లయన్స్ క్లబ్‌కు గుర్తింపు

ఎన్ వి రావు

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో శుక్రవారం లయన్స్ క్లబ్ మూడవ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి అధ్యక్షుడిగా లయన్ బొమ్మన కుమార్, ప్రధాన కార్యదర్శిగా లయన్ మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారిగా లయన్ సట్ట సురేష్,ఫస్ట్ విపి గా జెల్ల అనిల్ ఎన్నిక కాగా ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్ ఇన్నాలేషన్ అధికారి లయన్ నడిపల్లి వెంకటేశ్వరరావు వారు చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. నిరుపేదలకు చేయూత, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, నేత్ర పరీక్షలు, విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాటకం, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ నిరంతరం నిర్వహిస్తోందని తెలిపారు.సమాజ సేవే లక్ష్యంగా నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంతో ముందుకు సాగి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రతి సభ్యుడు సేవా దృక్పథంతో పనిచేస్తే సమాజంలో లయన్స్ క్లబ్‌కు మరింత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.అనంతరం నూతన అధ్యక్షుడు లయన్ బొమ్మన కుమార్ మాట్లాడుతూ, సభ్యుల సహకారంతో విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, యువత అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ వల్లాల కృష్ణహరి, జిల్లా క్యాబినెట్ కోశాధికారి లయన్ కొల్లూరు ఆనందం, రీజన్ చైర్‌పర్సన్ లయన్ జక్కు భూమేష్, జోన్ చైర్‌పర్సన్ లయన్ తాటిపాముల వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి లయన్ సాయిని నరహరి, మాజీ కోశాధికారి లయన్ తాడూరు సత్యనారాయణ,మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్,లయన్స్ క్లబ్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మొహర్రం పండగ వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొద్దిరోజుల క్రితం మజీదుల్లో పీర్లు, లాల్ సాహెబ్ లను ఏర్పాటు చేయగా చివరి రోజైన మొహర్రం పండగ రోజు కుల,మతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పీర్ల మజీద్ లోకి వెళ్లి వాటిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వేళలో పీర్లు,లాల్ సాహెబ్ లను ఊరేగింపుగా గోదావరి నది వద్దకు తీసుకువెళ్లారు. ఊరేగింపులో వందలాదిమంది పాల్గొని గోదావరి నది వద్దకు వెళ్లారు. అనంతరం గోదావరి నదిలో నిమజ్జనం చేసి తిరిగి మజీద్ వద్దకు వచ్చారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇట్టి వేడుకల్లో పాల్గొని నందీజ్ చౌరస్తా వద్ద పీర్లను దర్శించుకున్నారు. పులి వేషదారులు మంత్రితో ఫోటోలు దిగడానికి ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొహర్రం పండగ హిందూ, ముస్లిం ఐక్యతకు ఒక నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల కుదింపు ఆలోచనలు విరమించుకోవాలి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా విస్తృత కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా అధ్యక్షులు తిరుకోవేల శ్యామ్ సుందర్ అధ్యక్షతన జగిత్యాల లోని రామకృష్ణ డిగ్రీ కళాశాల జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4000 పాఠశాలలుగా కుదించాలనే ఆలోచన విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని, మొదటి దశలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నర్సరీ ,కేజీ తరగతులను ప్రవేశపెట్టి, తరగతి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, పర్యవేక్షణ పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడులను అభివృద్ధి చేయాలని, నూతన ఆవాసాలు పెరిగినందున పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే సమాజంలో అంతరాలు తొలగిపోతాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం లోపాలు. వీటిని సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయం. 15!! బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడవ విడత బడ్జెట్ లో కూడా 8.22!! దాటలేదు. యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్,కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ వేముల శ్రీనివాస్,జిల్లా ఆఫీస్ బేరర్లు పి. వి ప్రసాద్, ఆగమయ్య, శ్రీధర్, గోపి, ఆడిట్ కమిటీ సభ్యులు సిరిపురం శ్రీనివాస్,కృష్ణ కుమార్, శ్యామకుర శ్రీనివాస్, ప్రభాకర్, చిరంజీవి, నాగన్న,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఘనంగా మొహర్రం పండుగ

పీరీల నిమజ్జనంతో ఉత్సవాలకు ముగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల వ్యాప్తంగా మొహర్రం పండుగను ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పీరీలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో భక్తుల సందడి నెలకొంది. డప్పు చప్పుల నడుమ యువకులు పులి, తాటకి తదితర సంప్రదాయ వేషధారణలతో నృత్యాలు చేస్తూ గ్రామ వీధుల్లో ఊరేగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను తిలకించారు.పండుగ సందర్భంగా పీరీలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. హిందూ–ముస్లిం సోదరభావానికి ప్రతీకగా ఇరు వర్గాల ప్రజలు కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయగా, ప్రశాంత వాతావరణంలో మొహర్రం ఉత్సవాలు ముగిశాయి.

ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

తహసీల్దార్ నరేష్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల తహసీల్దార్ నరేష్ మండలంలోని నాచుపల్లి, హిమ్మత్ రావుపేట, రాంసాగర్, కొడిమ్యాల, పూడూరు గ్రామాలకు చెందిన బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ)లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈఎఫ్ ఫారమ్‌ల పంపిణీ, వాటి సక్రమ నిర్వహణ, అర్హులైన ఓటర్లకు ఫారమ్‌లు అందజేయడం, పూర్తి వివరాలతో వాటిని సేకరించడం వంటి అంశాలపై తగిన సూచనలు, సలహాలు అందించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. అలాగే ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ నరేష్ ఆదేశించారు. ప్రజల సహకారంతో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని త్వరితగతిన విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.

డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు

- యువత, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి
- తమ భవిష్యత్ ప్రణాళిక వైపు పయనించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :





డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించిన ర్యాలీనీ ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు నిర్వహించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట సే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని గుర్తు చేశారు . డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులకు డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు.పోలీస్ శాఖ శాంతి భద్రతల తో పాటు పోలీసులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు.యువత, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకువచ్చారని తెలిపారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు.

డ్రగ్స్ రహిత జిల్లా కోసం కార్యాచరణ

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో రాణించాలని పేర్కొన్నారు అందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా అవసరమని వివరించారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారు అందరూ దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ కు బానిస కావద్దని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు ఖాళీగా ఉండవద్దని, తమకు నచ్చిన అంశాల్లో సమయం కేటాయించాలని సూచించారు. డ్రగ్స్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్ బీ డీఎస్ పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు మత్తు పదార్థాలకు బలికావద్దు..

చక్కటి క్రమశిక్షణ.. నూరేళ్ల జీవితాన్ని ఇస్తుంది..

ఎసిపి మాధవి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఆధునిక సమాజంలో.. సామాజిక మాధ్యమాల భారిన పడుతున్న నేటి యువత క్రమశిక్షణను కోల్పోయి, ఒకరిని చూసి ఒకరు గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ, బానిసలుగా మారిపోయి, యువత బంగారు భవిష్యత్తు.. చేజేతులారా.. నూరేళ్ల జీవితాన్ని బలిచేసుకుంటున్నారని హుజురాబాద్ సబ్ డివిజనల్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి ఆందోళన వ్యక్తం చేసారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతో అంబేద్కర్ చౌక్ మోత్కులగూడెం నుండి స్థానిక గాంధీచౌక్ వరకు బ్యానర్‌లు, ప్లేకార్డు చేతపట్టి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎసిపి మాధవి, సిఐలు రామకృష్ణ గౌడ్, పులి వెంకట్ పోలీస్ సిబ్బంది విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీచౌక్‌లో మానవహారంగా ఏర్పడి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని యువత చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎసిపి మాధవి మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే చదువుతో పాటు అంతకుమించి చక్కటి క్రమశిక్షణ ఆటలు, యోగా లాంటి ఆరోగ్యాన్న కాపాడే వ్యాయామాలతో పాటు క్రమశిక్షణతో పాటు ఆహారపు అలవాట్లను చిన్ననాటి నుండే అలవర్చుకోవాలని ఎసిపి విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు వారి పిల్లల మీద ఎంతో ప్రేమ, మమకారం, కోటి ఆశలు పెట్టుకుని విద్యబుద్దులు నేర్చుకోమని శక్తికి మించిన ఆర్థిక భారాన్ని మోస్తూ ఉన్నత చదువులు చదివిస్తుంటే చెడు స్నేహాల వల్ల యువత తప్పుదారి పడుతున్నారని ఎసిపి మాధవి ఆవేదన వ్యక్తం చేసారు. యువత గూట్కా, పాన్ పరాక్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వైపు కన్నెత్తిన చూడకూడదని ఆమె హితబోద చేసారు. పాన్ షాపుల యాజమాన్యాలు భృతి పేరుతో వారి షాపులలో మత్తు పదార్థాలు విక్రయించిన, పాన్ షాపులలో నిల్వ ఉంచిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని పాఠశాలలకు నిబంధనల మేరకు దూరంగా ఉండాలని ఎసిపి మాధవి హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎక్కడైన విక్రయిస్తున్నట్లు గానీ, ఎవరైన వినియోగిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎసిపి విజ్ఞప్తి చేసారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువతరం, విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని, అవి జీవితాన్ని సర్వనాశనం చేస్తాయని భవిష్యత్తును కోల్పోయి సమాజంలో అన్ని కోల్పోయి రోడ్డునపడి నిండ నూరేళ్ల జీవించాల్సిన జీవితాలను అర్థంతారంగా ముగించుకోవద్దని ఆమె హితబోదచేసారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు..? నిత్యం ఎవరితో గంటల తరబడి సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్నారు..? బయట వారి ప్రవర్తన ఎలా ఉంటుంది..? అన్న విషయాలను ఎప్పటికప్పుడు ఓ కంట కనిపెట్టాలని ఎసిపి మాధవి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటి యువతరం భవిష్యత్తు డ్రగ్స్ బారిన పడద్దని అనేక విధాల చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు. మత్తు పదార్థాలపై అన్ని వర్గాల ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణగౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్‌లు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి గంజాయిని సరఫరా చేసే అంతరాష్ట్ర ముఠాలపై, స్థానికులపై 24గంటలు రైల్వేస్టేషన్‌లు, ఆర్టిసీ బస్టాండ్‌లు, నిర్మాణుష్య ప్రాంతాలపై గట్టి నిఘా వేసి ఉంచామని, రానున్న రోజుల్లో మత్తు పదార్థాల వాసన లేకుండా విక్రయించే వారి ఆచూకి లేకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని, తల్లిదండ్రులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రజా సంఘాలు సంపూర్ణంగా మత్తు పదార్థాల వాడకంపై ప్రజల్లో విధిగా అవగాహన కల్పించాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి

- పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి
- పెద్దపల్లిలో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ మానవహారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎసఐ నరేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని కళాశాల మైదానం నుంచి జెండా చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమైన డ్రగ్స్ రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత కొన్ని రోజులుగా పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, గోదావరిఖని ఏసీపీ రమేష్, సీఐ ప్రవీణ్ కుమార్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. డ్రగ్స్ వినియోగం మానవ శరీరంలోని కేంద్ర నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపి ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యాభ్యాసంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని శారీరక, మానసిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లా, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఏసీపీ జి.కృష్ణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో, మంచి అలవాట్లతో ఎదగాలని, గంజాయి, మద్యం, సిగరెట్లు, ఇతర మాదకద్రవ్యాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివించి వారి మంచి భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని కోరారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొంటూ, డ్రగ్స్ వినియోగం, విక్రయం, అక్రమరవాణా లేదా గంజాయి సాగుకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే డయల్100 లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1908కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. గంజాయి సాగు, అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగంలో పాల్గొనే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు, ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కృషి చేస్తామని డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎస్ ఐ నరేష్, రూరల్ ఎస్ ఐ మధుకర్, ఎస్ ఐ శ్వేత, లయన్స్ క్లబ్ నాయకులు కావేటి రాజగోపాల్, బొంకూరి అవినాష్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించిన బిల్లా తన్విత...

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త :

ఇటీవల రాజమండ్రి నగరము లోని ఎన్సీఎం కళాక్షేత్రంలో నిర్వహించిన కళా సమ్మేళనం 2026నృత్య ప్రదర్శన పోటీలలో అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ బహుమతి సాధించిన హుజురాబాద్ నివాసి బిల్లా తన్వితను హుజరాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్థానిక పద్మాలయ క్లాత్ షోరూంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ



జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ నాట్యాచార్యుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణ పొంది రాజమండ్రి నగరంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన పోటీలలో తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ స్థానాన్ని సాధించి హుజురాబాద్ ప్రాంతానికి వన్నె తెచ్చిన బిల్లా రాజ్ కుమార్ దీప్తిల ముద్దు బిడ్డ బిల్లా తన్వితను జేఏసీ పక్షాన హృదయపూర్వకముగా అభినందనలు తెలిపారు. చిన్నారి తన్విత ఇకముందు కూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి నృత్య ప్రదర్శన పోటీలలో మరెన్నో బహుమతులు సాధించి హుజురాబాద్ కీర్తి పతాకాన్ని ఉన్నత శిఖరాలలో రెపరెపలాడించి ఈ ప్రాంతానికి జాతీయస్థాయిలో ఉన్నతమైన గుర్తింపు తీసుకు రావాలని ఆకాంక్షి చినారు. కళతో పాటు విద్యలో కూడా రాణించి ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకుని రావడమే కాకుండా సమాజంలో మంచి గుర్తింపు పొందాలని అభిప్రాయ పడినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, పల్లె ప్రశాంత్, తాటిపాముల కనకయ్య, దేవసాని ప్రియదర్శిని, మంద భిక్షపతి, దొంత హరికిషన్, మంచికట్ల విజయ్ కుమార్, గాజర్ల బుచ్చిరాజు, మావునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి, జీవన్ కుమార్, పోగు సమ్మయ్య, రజినీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కొత్తపెల్లి బాలాజీ చేనేత సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం.....

బాలాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా కొలిపాక సంపత్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల బాలాజీ చేనేత సహకార సంఘం పాలకవర్గ ఎన్నికలు శుక్రవారం రోజున ఎన్నికల అధికారి అరుణ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎన్నికల్లో పాలకవర్గ ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు.అధ్యక్షుడిగా కొలిపాక సంపత్, ఉపాధ్యక్షుడిగా ఆడెపు రాజయ్య, కోశాధికారిగా వల్లంపట్ల బాబు పాలకవర్గ సభ్యులుగా మూడుతనపెల్లి రమేష్,శ్రీరాం రాజు, మహారాజు స్వరూప , శారద, ఓల్లాల రజిత, ముడుతనపల్లి రాజమణి లు ఎన్నిక కాగా వీరిని కోర్కల్ చేనేత సంఘం అధ్యక్షులు సత్యనారాయణ జమ్మికుంట చేనేత సంఘం అధ్యక్షులు రమేష్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ చేనేత సంఘ మాజీ అధ్యక్షుడు కొంపల్లి రాజయ్య, సంఘ నాయకులు ఆడపు రాజనర్స తదితరులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

మడిపల్లిలో ఇంటింటికి ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం బిఎల్ఓ లు, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ సర్వే అసిస్టెంట్లు ఇంటింటికి తిరిగి ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ అసిస్టెంట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ గ్రామ సర్పంచ్ పసుల

ఓటరు సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు

కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:

ఓటరు సవరణ సర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు కోరారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో శుక్రవారం ఈ మేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఎస్ ఐ ఆర్ తో ప్రతి ఒక్కరూ తమ ఓటుకు సంబంధించిన పూర్తి వివరా లను సమగ్రంగా సమీక్షి ంచుకోవచ్చునని, ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.నిరక్ష ్యు ్ల చేస్తే ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసు కోవాలని సూచించారు.తొలుత ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ జీ. వరలక్షి ్మ, బి ఎల్ ఎ జి.వెంకన్న, బత్తుల రాంబాబు, రాయల వీరన్న, గొర్రెపాటి రామయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నీతలరాతను మార్చే అసలైన ఆయుధం.."చదువే"

ఏన్కూరు,జూన్ 26, ప్రభాతవార్త :

ఒక మనిషి జీవితాన్ని..కుటుంబ భవిష్యత్తును..సమాజంలో అతని స్థానాన్ని మార్చగల గొప్ప శక్తి చదువు.పేదరికం కష్టాలు..అవకాశాల కొరత వంటి ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధికమించి ఉన్నత శిఖరాలను అధిరోహించే మార్గం విద్యేనని విద్యావేత్తలు..మేధావులు పేర్కొంటున్నారు. నేటి పోటీ ప్రపంచంలో ధనం కంటే..జ్ఞానానికి ఎక్కు వ విలువ ఉంది.చదువుకున్న వ్యక్తి కేవలం ఉద్యోగాన్ని మాత్రమే కాదు..ఆత్మవి శ్వాసాన్ని..వ్యక్తిత్వ వికాసాన్ని..నా యకత్వ లక్షణాలను..సమాజానికి సేవ చేయాలనే బాధ్యతను కూడా సంపాదిస్తాడు.అందుకే విద్య అనేది ఒక స ర్టిఫికెట్ మాత్రమే కాదు..జీవితాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధం.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరిస్థితులను సాకుగా చూపకుండా చదువును తమ విజయానికి పునాదిగా మార్చుకోవాలి.చరిత్రలో సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన ఎంతోమంది కేవలం విద్య బలంతోనే అత్యున్నత పదవులను అధిరోహించి లక్షల మం దికి ఆదర్శంగా నిలిచారు.వారి విజయాల వెనుక ఉన్న అసలైన రహస్యం కష్టపడి చదవడమే. నీ తలరాతను ను వ్వే రాయాలి! అనే స్ఫూర్తిదాయకమైన మాటను నిజం చేసే అసలైన చదువు అనేది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదు..అది మన ఆలోచన విధానాన్ని..నైపుణ్యాలను..మరియు వ్యక్తిత్వాన్ని మార్చే ఒక అద్భుతమైన సాధనం.చ దువు అనేది కేవలము పుస్తకాలు చదవడం మాత్రమే కాదు..అది జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లే ఏకైక ఆ యుధం..కోరుకున్న భవిష్యత్తును సొంతం చేసుకోవడానికి ఇది అత్యంత శక్తివంతమైన మార్గం.చేతి గీతలను చూ సుకొని భవిష్యత్తునునిర్ణ యించుకోవడం కాదు..కష్టపడి చదివి..మీ తలరాతను మీరే మార్చుకోవాలి.. జీవితంలో విజయాన్ని సాధించడానికి అవసరమైన..ఆ అసలైన చదువు..ప్రస్తుత కాలములో మొబైల్ ఫోన్లు..సోషల్ మీడి యా..అనవసర వ్యసనాలు విద్యార్థుల లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయి.అందుకే సమయాన్ని సద్వినియోగం చేసు కుంటూ ప్రతిరోజు క్రమశిక్షణతో చదివితే విజయం తప్పక సొంతమవుతుంది.తల్లి దండ్రులు కూడా మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా..పిల్లల్లో చదువుపై ఆసక్తి..ఆత్మవిశ్వాసం పెంపొందించే వాతావరణాన్ని కల్పించాల్సిన అవసర ము ఉంది.జన్మతో వచ్చిన పరిస్థితులు..నీ భవిష్యత్తును నిర్ణయించవు..నీవు సంపాదించిన చదువే నీతల రాతను రాస్తుంది..చదువుతోనే..నీ స్థాయి మారుతుంది.విద్యే జీవితాన్ని వెలిగించే దీపం..దానిని గట్టిగా పట్టుకున్న వారే వి జయ శిఖరాలను చేరుకుంటారు మిత్రమా.

ఓటరు సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు

కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:

ఓటరు సవరణ సర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు



కోరారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో శుక్రవారం ఈ మేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఎస్ ఐ ఆర్ తో ప్రతి ఒక్కరూ తమ ఓటుకు సంబంధించిన పూర్తి వివరా లను సమగ్రంగా సమీక్షి ంచుకోవచ్చునని, ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.నిరక్ష ్యు ్ల చేస్తే ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసు కోవాలని సూచించారు.తొలుత ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ జీ. వరలక్షి ్మ, బి ఎల్ ఎ జి.వెంకన్న, బత్తుల రాంబాబు, రాయల వీరన్న, గొర్రెపాటి రామయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నీతలరాతను మార్చే అసలైన ఆయుధం.."చదువే"

ఏన్కూరు,జూన్ 26, ప్రభాతవార్త :

ఒక మనిషి జీవితాన్ని..కుటుంబ భవిష్యత్తును..సమాజంలో అతని స్థానాన్ని మార్చగల గొప్ప శక్తి చదువు.పేదరికం కష్టాలు..అవకాశాల కొరత వంటి ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధికమించి ఉన్నత శిఖరాలను అధిరోహించే మార్గం విద్యేనని విద్యావేత్తలు..మేధావులు పేర్కొంటున్నారు. నేటి పోటీ ప్రపంచంలో ధనం కంటే..జ్ఞానానికి ఎక్కు వ విలువ ఉంది.చదువుకున్న వ్యక్తి కేవలం ఉద్యోగాన్ని మాత్రమే కాదు..ఆత్మవి శ్వాసాన్ని..వ్యక్తిత్వ వికాసాన్ని..నా యకత్వ లక్షణాలను..సమాజానికి సేవ చేయాలనే బాధ్యతను కూడా సంపాదిస్తాడు.అందుకే విద్య అనేది ఒక స ర్టిఫికెట్ మాత్రమే కాదు..జీవితాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధం.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరిస్థితులను సాకుగా చూపకుండా చదువును తమ విజయానికి పునాదిగా మార్చుకోవాలి.చరిత్రలో సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన ఎంతోమంది కేవలం విద్య బలంతోనే అత్యున్నత పదవులను అధిరోహించి లక్షల మం దికి ఆదర్శంగా నిలిచారు.వారి విజయాల వెనుక ఉన్న అసలైన రహస్యం కష్టపడి చదవడమే. నీ తలరాతను ను వ్వే రాయాలి! అనే స్ఫూర్తిదాయకమైన మాటను నిజం చేసే అసలైన చదువు అనేది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదు..అది మన ఆలోచన విధానాన్ని..నైపుణ్యాలను..మరియు వ్యక్తిత్వాన్ని మార్చే ఒక అద్భుతమైన సాధనం.చ దువు అనేది కేవలము పుస్తకాలు చదవడం మాత్రమే కాదు..అది జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లే ఏకైక ఆ యుధం..కోరుకున్న భవిష్యత్తును సొంతం చేసుకోవడానికి ఇది అత్యంత శక్తివంతమైన మార్గం.చేతి గీతలను చూ సుకొని భవిష్యత్తునునిర్ణ యించుకోవడం కాదు..కష్టపడి చదివి..మీ తలరాతను మీరే మార్చుకోవాలి.. జీవితంలో విజయాన్ని సాధించడానికి అవసరమైన..ఆ అసలైన చదువు..ప్రస్తుత కాలములో మొబైల్ ఫోన్లు..సోషల్ మీడి యా..అనవసర వ్యసనాలు విద్యార్థుల లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయి.అందుకే సమయాన్ని సద్వినియోగం చేసు కుంటూ ప్రతిరోజు క్రమశిక్షణతో చదివితే విజయం తప్పక సొంతమవుతుంది.తల్లి దండ్రులు కూడా మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా..పిల్లల్లో చదువుపై ఆసక్తి..ఆత్మవిశ్వాసం పెంపొందించే వాతావరణాన్ని కల్పించాల్సిన అవసర ము ఉంది.జన్మతో వచ్చిన పరిస్థితులు..నీ భవిష్యత్తును నిర్ణయించవు..నీవు సంపాదించిన చదువే నీతల రాతను రాస్తుంది..చదువుతోనే..నీ స్థాయి మారుతుంది.విద్యే జీవితాన్ని వెలిగించే దీపం..దానిని గట్టిగా పట్టుకున్న వారే వి జయ



తిరుమలవెంకటేష్ జమ్మికుంట ఏఎంసీ డైరెక్టర్ ఎగ్గెటి సాధనానందం కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన అధ్యక్షుడు సూర్య తేజరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి కుమారస్వామి,మంగ అశోక్ ,పంజాల ప్రవీణ్,అప్పాల మధు, బిఎల్ఓ లు భోగ కరుణ, గంగారపు అరుణ, నమ్మీడ్ల కవిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

